నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం మార్చి 18, 2025 www.navatelangana.com



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేస్తూ..విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడంతోపాటు బడిబయట పిల్లలు పాఠశాలలకు వచ్చేలా చేయడం మధ్యాహ్న భోజన పథకం లక్ష్యం. విద్యార్థులకు విద్యతోపాటు మధ్యాహ్నం నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందించాలని ప్రభుత్వం ఈ పథకాన్ని అమలుచేస్తోంది. నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించింది. అయితే నానాటికీ పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆ భోజన ఖర్చుకు సంబంధించి మెనూ మాత్రం పెంచడం లేదు. మధ్యాహ్నభోజనంలో వారానికి మూడ్రోజులు విద్యార్థులకు గుడ్లుపెట్టాల్సి ఉంది. ప్రస్తుతం కూరగాయలు, గుడ్ల ధరలు పెద్దఎత్తున పెరిగాయి. గత మాసం వరకు ప్రభుత్వం గుడ్డుకు కట్టిచ్చేది మాత్రం రూ.5. మార్చి నెల నుంచి గుడ్డుకు ఆరు రూపాయలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ ప్రకటన చేయడం హర్షించదగ్గ విషయం అయినప్పటికీ గతంలో ఉన్న గుడ్ల బిల్లు నేటికీ అందలేదు.

బిల్లులు చెల్లించకుంటే.. మధ్యాహ్న భోజనం వండేదెట్టా..?

- గుడ్ల బిల్లు లేదు.. జీతం లేదు..
- 1నుండి 8వ తరగతి వరకు బిల్లులు జమా
- 9, 10 తరగతుల బిల్లుల కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 3143 ప్రభుత్వపాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో లక్ష 76,659 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. నల్లగొండ జిల్లాలోమొత్తం 1483 పాఠశాలల్లో.. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలు 229, ప్రాథమికోన్నత పాఠ శాలలు 126,ప్రాథమిక పాఠశాలలు 1128 ఉన్నాయి. 70 వేల 18మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. సూర్యా పేట జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 700, ప్రాథమికోన్నత పాఠశాలలు 81, ఉన్నత పాఠశాలలు 217 ఉన్నాయి.విద్యార్థులు 66,999 మంది ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం పాఠశాలలు 662 ఉండగాఅందులో 39642 మంది విద్యార్థులువిద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనంతో పాటు వారానికి మూడ్రోజులు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం కోసం గుడ్డును అందిస్తున్నారు.

ఏడు నెలలుగా ఆగిన బిల్లులు

కూరగాయల బిల్లుతోపాటు కోడిగుడ్ల బిల్లును ప్రభుత్వం ప్రత్యేకంగా అందిస్తోంది. అయిత, ఏడు మాసాలుగా మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు కోడిగుడ్ల బిల్లుచెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. మధ్యాహ్నభోజన కార్మికుల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమేకావడంతో.. అప్పులు చేసి విద్యార్థులకు పౌష్టికాహారంపెడుతున్నారు. కిరాణా షాపుల్లో ఉద్దెర ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు.

9, 10 తరగతుల బిల్లుల కోసం ఎదురుచూపులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఒకే విధంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం మాత్రం కేంద్ర బడ్జెట్ రాష్ట్ర బడ్జెట్ వేరుచేసి వేరు వేరుగా బిల్లులు చెల్లిస్తున్నారు. దీంతో ఒకటో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు చదువుకునే విద్యార్థుల బిల్లులు ఒక దఫాలో 9, 10 తరగతి విద్యార్థుల బిల్లులు మరో దఫాలో అందిస్తున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన కార్మికుల పోరాట ఫలితంగా ఒకటో తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థుల బిల్లు మాత్రమే ఖాతాలో జమ చేశారు. ఇంకా కోడిగుడ్డు బిల్లు జమా కాలేదు. బిల్లులు చేసి ఎస్టీఓకు పంపినట్టు అధికారులు పేర్కొంటున్నారు.

బిల్లులు చెల్లించకపోతే.. ఎలా పెట్టాలి
నడింపల్లి సరిత, మధ్యాహ్న భోజన కార్మికురాలు



మార్కెట్లో కూరగాయల ధరలు నిత్యవసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. విద్యార్థుల కోసం నిత్యం తాము తపన పడుతూ వేరే పనికి వెళ్లకుండా మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం నుంచి రావాల్సిన సకాలంలో అందకపోవడంతో అప్పులు తీసుకొచ్చి పెట్టు బడి పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. మధ్యాహ్న భోజన బిల్లును ఒకటి నుంచి 8వ తరగతి వరకు ఒక విధంగా 9వ తరగతి 10వ తరగతి విద్యార్థులకు మరో విధంగా వేరువేరుగా బిల్లులను కులాల వారిగా సిద్ధం చేసి ఎప్పుడు ఏ బిల్లు వస్తుందో అర్థం కాని పరిస్థితి ఉంది. విద్యార్థుల కోసం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి బిల్లుల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. సకాలంలో బిల్లులు చెల్లించకుంటే మధ్యాహ్న భోజనాన్ని ఎలా వండి పెట్టాలి .ఇకనైనా ప్రభుత్వమధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో,మార్కెట్ ధరలకుఅనుగుణంగా బిల్లులు చెల్లించాలి.

పెరిగిన జీతం ఎప్పుడు ఇస్తారు సారూ..
ఒంటె పాక కలమ్మ మధ్యాహ్న భోజన కార్మికురాలు ఎల్లారెడ్డిగూడెం



గత ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు వెయ్యి రూపాయలు ఒక్కొక్క కార్మికునికి చెల్లించేది. వెయ్యి రూపాయల నుంచి మూడు వేలకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నాటి నుంచి నేటి వరకు పెంపుదల ప్రకటనకు మాత్రమే మిగిలింది. నేటి వరకు పెరిగిన జీతం మాత్రం రావడం లేదు.వెంటనేపెరిగిన జీతం చెల్లించాలి



ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ మొబైల్ సెంటర్స్ ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ మొబైల్ సెంటర్స్‌ను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ జిల్లా కలెక్టరేట్ దగ్గర అంగన్వాడి ఉద్యోగులు పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాల ద్వారా ఐసీడీఎస్ ను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నదన్నారు. అందులో భాగంగా చట్టాన్ని తెచ్చి ఐసిడిఎస్ ను మూతపడే పరిస్థితులకు దారి తీస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఐసీడీఎస్ నిర్వీర్యం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో ఐసీడీఎస్ రక్షణ కోసం తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో పొందుపరిచిన కనీస వేతనం రూ.18వేల ఈ బడ్జెట్లో ప్రతిపాదించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు చొప్పున ఇస్తామని మంత్రి సీతక్క తెలియజేశారు. కానీ వారు ఈ సందర్భంగా మాట తప్పి రూ.50వేలు కుదించడం చాలా అన్యాయమని అన్నారు. మినీ అంగన్వాడీలకు 10 నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని కోరారు. అనంతరం 23 కోరికల డిమాండ్ పత్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి కి అందజేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ .లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు కే విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి బి.పార్వతి, ఉపాధ్యక్షులు మన్నెమ్మ సైదమ్మ కే రజిత ,పరిపూర్ణ ,సరిత, సుభాషినలీ, సునంద, దాడి అరుణ, ప్రమీల, స్వప్న, పద్మ స్వరాజ్యం, అరుణ ,ఎల్లమ్మ, యాదమ్మ ,అరుణ , సీఐటీయూ నాయకులు అవుట రవీందర్, అద్దంకి నరసింహ, పోలె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు ఈనెల 17, 18న 48 గంటల సమ్మెలో భాగంగా సోమవారం మొదటి రోజు సమ్మె ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయు) కార్యదర్శి బొంద పార్వతి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి పట్టణ కార్యదర్శి తిరుపతి రామ్మూర్తి మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్వాడి సెంటర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ ర్యక్రమంలో యూనియన్ నాయకులు స్వరాజ్యం, రాదాబాయి, ప్రమీల, అరుణ, సైదమ్మ, రషీద బేగం, షాహీన్ పాల్గొన్నారు..



పంట మార్పిడి పై జిల్లా రైతులకు అవగాహన కల్పించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పంట మార్పిడి పై జిల్లా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజన్‌కు ముందే ఆయా డివిజన్ల వారిగా రైతు సదస్సులను నిర్వహించాలని చెప్పారు. ఆరుతడి,ఉద్యాన పంటలు పండించినట్లయితే తక్కువ నీరు అవసరం అవుతుందని ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రైతులకు పంట మార్పిడి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో 'మఖాన' పంటను అధిక మొత్తంలో పండిస్తున్నారని, ఈ పంట వల్ల లాభం ఎక్కువగా వస్తుందని ,జిల్లా రైతులు ఈ పంటను సాగు చేసే విధంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలని కోరారు.

యూనిఫామ్స్ ముందస్తుగా సిద్ధం చేయాలి

గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థులకు జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం తర్వాత యూనిఫామ్స్ ఇచ్చేందుకుగాను జిల్లా విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు ముందే చర్యలు తీసుకోవాలని, డిఈఓ బిక్షపతిని, డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. కాగా డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 1180 పాఠశాలల్లో 70,253 మంది విద్యార్థులకు యూనిఫార్మ్ కుట్టేందుకు 1180 స్వయం సహాయక బృందాలను గుర్తించడం జరిగిందని, ఒక్కో సంఘానికి 70 చొప్పున డ్రెస్సులను ఇస్తున్నామని , మెటీరియల్ వచ్చిన వెంటనే మే 31 నాటికి వీటిని కుట్టడం పూర్తిచేసి అందజేస్తామని తెలిపారు.

తాగునీటిఎద్దడి లేకుండా చర్యలు

మున్సిపాలిటీలు, గ్రామాలలో తాగునీటిఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మిషన్ భగీరథ తాగునీటిని ఇతర అవసరాలకు వాడవద్దని, ఒకవేళ ఎవరైనా ఆ విధంగా వాడినట్లయితే జరిమానా విధిస్తామని హెచ్చరించాలని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, ఇన్చార్జి డి ఆర్ ఓ వై. అశోక్ రెడ్డి,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న విజయ్



నవతెలంగాణ-క్లాక్‌టవర్

హైదరాబాద్ స్టేట్ ఫోటో జర్నలిస్టు సంఘం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ సూరవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డును ఆంధ్రజ్యోతి నల్గొండ సీనియర్ ఫొటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్ గౌడ్ అందుకున్నారు. ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు ఫొటో జర్నలిస్టులు, జర్నలిస్టులు అంభినందనలు తెలిపారు.

ఆశాలకు బడ్జెట్లో ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ప్రకటించాలి





- సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ- వేములపల్లి

ఆశా వర్కర్లకు రేపు ప్రవేశపెట్టే బడ్జెట్లో ఫిక్స్‌డ్ వేతనంగా రూ.18వేలు ప్రకటించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా కార్యకర్తలను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పి హామీ విస్మరించిందన్నారు. ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎదుట ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, ప్రజా సంఘం నాయకులు వడ్డే గాని సైదులు, అయితగాని విష్ణు, ఆశా సంఘం నాయకురాలు పుట్టల రాధిక, పుట్టల విఘ్నేశ్వరి, ప్రేమలత, నాగమణి, సుజాత, సైదమ్మ రజిత, కవిత పాల్గొన్నారు.

చిట్యాల : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి, వారి వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల మండల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశా వర్కర్ల వేతనాలు పెంచి, రెగ్యులరైజ్ చేయాలని కోరారు.ఈ ధర్నాకు బీజేపీ జిల్లా నాయకులు చికిలమెట్ల అశోక్ హాజరై మద్దతు తెలిపారు.అనంతరం తహశీల్దార్ కృష్ణా నాయక్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు గంగుల జయమ్మ, కార్యదర్శి పోశబోయిన సైదమ్మ నాయకులు యస్ పుష్పలత,కె బాగ్యమ్మ,బి లక్ష్మి, రేణుక,వి సైదమ్మ,సిఐటియు నాయకులు రాములు, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



చండూరు : అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18 వేల వేతనం నిర్ణయించాలని, అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ చండూరుమండల అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి, కట్ట పద్మ, విజయలక్ష్మి, నాగమణి, పరమేశ్వరి, సిహెచ్ రోజా, లలిత, సుమలత, వేధావతి, నాగమణి, జ్యోతి, జయమ్మ, లక్ష్మి, దుర్గ, స్వప్న, భవాని, రాణి, పద్మ, అలివేలు, సుజాత, సంతోషి, నాగలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18వేలు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) మండల అధ్యక్ష కార్యదర్శులు రామావత్ కవిత, డి సునీత, తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా కమిటీ సభ్యులు కోరె లలిత, శిర్ర మమత, మండల ఉపాధ్యక్షురాలు ఏ కవిత, సునీత,యాదమ్మ రజిత, పద్మ,అరుణ, భాగ్యమ్మ, ఇందిరా, అండాలు, అంజమ్మ సైదమ్మ, పద్మ, నాగమణి, విజయలక్ష్మి యశోద, రేణుక, కౌసల్య, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.



క్లాక్‌టవర్ : కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా 2025 26 బడ్జెట్లో ఫిక్స్ వేతనం 2018 వేలు అమలు జరిగే విధంగా నిధులు కేటాయింపు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండ మండల తహసీల్దార్ శ్రీనివాస్ కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల వేతనాల పెంపు కోసం బడ్జెట్లో నిధులు పెంచాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్ర సౌజన్య, ఎడవెల్లి ప్రేమలత , సిహెచ్ వీరభద్రమ్మ రేణుక ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



కట్టంగూర్: ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ గగులోతు ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ మండల అధ్యక్షులు చౌగోని ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు చెరుకు జానకి,శోభ,పుష్పాంజలి,రేణుక,అనిత, సునీత, జ్యోతి మంగమ్మ, పార్వతమ్మ,సుజాత ఉన్నారు.





సన్నబియ్యం కోసం... ఎదురుచూపులు

నవతెలంగాణ-చండూరు

దొడ్డు బియ్యం పంపిణీచేయడం వల్ల కొంతమంది ప్రజలు తినలేకవాటిని అమ్ముకుంటున్నారు. దీని వల్ల రేషన్‌బియ్యం అక్రమ రవాణా పెరిగింది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీచేస్తామని ప్రకటించింది. సన్నబియ్యం పంపిణీచేసేందుకు ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నట్టు కనిపించడంలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

మండల వ్యాప్తంగా 22 చౌక ధార దుకాణాలు ఉన్నాయి. వీటి లో 11,598 రేషన్ కార్డు దారులు ఉన్నారు.అంత్యోదయ 833 కార్డులు, సాధారణ రేషన్ కార్డులు 10,765 కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులు కావటంతో మరింత రేషన్ కార్డులు పెరిగే అవకాశం ఉంది. రేషన్ కార్డులు పేర్ల నమోదు కావడంతో ప్రస్తుతం రేషన్ డీలర్లకు ఈనెల కొంతమేరకు బియ్యం కోట పెరిగినట్లు సమాచారం.

చుక్కలు చూపిస్తున్న సన్న బియ్యం ధరలు

ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో సన్న బియ్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి కిలో సన్న బియ్యం రూ.50 నుంచి రూ.60 రూపాయల వరకు ధర పలుకుతుంది. సన్న బియ్యం వినియోగం కావడంతో ధరలు పెరిగిపోతున్నాయని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు .మరోపక్క ప్రభుత్వం పంపిణీ చేసే దొడ్డు బియ్యాన్ని కొన్ని కుటుంబాలు తినకుండా అమ్ముకుంటు న్నాయని మండలంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. సన్న బియ్యం పేద ప్రజలు కొని తినాలన్నా వారికి కొనేంత స్థోమత లేదు. ప్రభుత్వం స్పందించి త్వరలో చౌక ధర దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యం సరఫరా చేయాలని ప్రజలు విజ్ఞప్తి కోరుతున్నారు.

ఉగాది నుండి సన్న బియ్యం ఇవ్వాలి
గురుజాల లక్ష్మమ్మ కస్తాల గ్రామం



ఎన్నికల సమయంలో ప్రభుత్వం చెప్పిన విధంగానే సన్న బియ్యం సరఫరా చేయాలి. మాలాంటి పేద వాళ్లకు సన్న బియ్యం తినే మోక్షం రావాలి. ప్రభుత్వం వెంటనే మాకు అందించాలి.

ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు
తహసీల్దార్ దశరథ, చండూరు

సన్న బియ్యంపై ప్రభుత్వం నుండి మాకు ఇంతవరకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా అవుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చిన వెంటనే సన్న బియ్యం అందిస్తాం.

అంబారిపేటలో మంచినీటి సమస్యను పరిష్కరించండి

నవ తెలంగాణ -నకిరేకల్

శాలిగౌరారం మండలంలోని అంబారిపేట గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చలకాని వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని అంబారిపేట గ్రామంలో ఆ పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో గ్రామంలోని ప్రజలంతా ముక్తకంఠంతో మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సర్వే బృందం దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా వివిధ వీధులలో సిసి రోడ్లు, డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు. రైతు భరోసా, ధరణి సమస్యలు రైతులు బృందానికి విన్నవించారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, గ్రామ శాఖ కార్యదర్శి చలకాని కుమార్, నాయకులు నూనె గట్టయ్య, చలకాని శ్రీశైలం, నూనె నరేష్, మాగి నరసయ్య, చలకని అంజయ్య పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రతిభను నిరూపించుకోవాలి

నవతెలంగాణ-చిలుకూరు



విద్యార్థులు ప్రతిభను నిరూపించుకోవాలని, జీవితంలో తల్లిదండ్రులను గురువులను చదువుకున్న పాఠశాలను పుట్టి పెరిగిన గ్రామాన్ని గౌరవించినప్పుడే తమ ప్రతిభలను కాపాడుకున్న వారు అవుతారని చిలుకూరు మండల ఎంఈఓ ఎం.గురవయ్య అన్నారు. సోమవారం మండలంలోని బేతవోలు గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో పేరు ప్రతిష్టలు సంపాదించాలంటే అందరిని గౌరవించాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాద సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

నవతెలంగాణ-పెనపహాడ్



మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష సామగ్రిని మండల విద్యాధికారి నకరికంటి రవి సోమవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో 8 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్ ఒకటి, కేజీబీవీ బీసీ గురుకులాలు మొత్తం 11 స్కూళ్లలో 320 టెన్త్ క్లాసు పిల్లలకు ఎగ్జామినేషన్ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హెచ్ఇవో భూతం రాజు, చంద్రశేఖర్, జీఎన్ఎమ్ వీరమ్మ సీఆర్పీలు సైదయ్య, నాగు వైహిద్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మూగ జీవాలకు.. నీటి గోస

- ఉమ్మడి మండలంలో నిరుపయోగంగా నీటి తొట్లు
- పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-నూతనకల్

ఎండాకాలంలో పశువుల దాహార్తిని తీర్చడం కోసం ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా పట్ల నిర్మాణం చేపట్టింది అసలే ఎండాకాలం ఉమ్మడి మండల పరిధిలో వర్షాకాలంలో ఆగస్టు సెప్టెంబర్ నెలలో ఒకేసారి భారీ వర్షాలు కురిసి చెరువులు కుంటలు అలుగులు పోశాయి కానీ గడిచిన ఆరు నెలల కాలంలో ఏ ఒక్కసారి కూడా వర్షం పడకపోవడంతో కానీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా వర్షాలు కురవకపోవడంతోపాటు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని నామమాత్రంగానే వదిలారు పూర్తిస్థాయిలో ఒక్క చెరువు కూడా నిండలేదు కావున చెరువులు కుంటలు పూర్తిగా నీరు లేక అడుగు అంటే పరిస్థితికి చేరుకున్నాయి దీంతో భూగర్భ జలాలు కూడా తగ్గాయి పశువులకు అడవిలో నీరు దొరకడం కష్టమైంది రైతులు పంట పొలంలో మూగ జీవులను నీరు త్రాగడం ఇవ్వరు అందుకే గత ప్రభుత్వ కృషితో నేటి తోట్ల నిర్మాణం చేశారు.

ఉమ్మడి మండలంలో నీటి తోట్ల నిర్మాణం..

గత ప్రభుత్వం ఉమ్మడి మండలంలో ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలకు గాను 114 నీటి తొట్లకు సుమారు రూ.22 లక్షల 80 వేలతో నిర్మాణం చేపట్టారు. వీటి నిర్మాణం వాటర్ షెడ్, గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి పథకాల ద్వారా నిర్మాణం చేపట్టి నీటి కలెక్షన్ ఇచ్చి చేసి కొంతకాలం వాటర్ నడిపారు. వాటిని ఉపయోగించుకునేది గ్రామ పంచాయతీ సిబ్బంది వాటిద్వారా ఎండాకాలంలో నీటి ఎద్దడిని తీర్చి పశువులకు అందించాల్సిన ఉద్దేశంతో వీటిని ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టారు.

నిరుపయోగంగా నీటి తోట్లు..

మండలంలో నిర్మించిన సగానికి పైగా నీటి తొట్లలో కనీసం మీరు నింపడం లేదు. గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో కంపచెట్లు అల్లుకొని పోయాయి.. అనేకచోట్ల శిథిలావస్థ చేరి కూలిపోయాయి వెంటనే సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మూగజీవుల నీటి ఎద్దటిని తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.



నిరుపయోగంగా శిథిలావస్థకు చేరిన నీటి తొట్లెలు..

తోట్లలో నీటిని నింపాలి: సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి



చెరువులు, కుంటల్లో నీరులేక, భూగర్భ జలాలు అడుగంటడంతో మూగజీవులకు దాహార్తి తీర్చే అవకాశం లేకుండా పోయింది. కనీసం ఎస్సారెస్పీ కాలువలలో కూడా చుక్కానీరు లేదు. కాబట్టి సంబంధిత అధికారులు స్పందించి ప్రతి గ్రామంలో ప్రతి నీటి తొట్టిని నీటితో నింపాలి. అలాగే పగిలిపోయిన నీటి తొట్లను పునర్ నిర్మాణం చేపట్టాలి.

ఆన్‌లైన్ బెట్టింగ్స్‌తో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

- సీఐ శ్రీను నాయక్

నవతెలంగాణ-తుంగతుర్తి



యువత, విద్యార్థులు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసినా, ఆడినా.. కఠిన శిక్షలు తప్పవని సీఐ శ్రీను నాయక్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మారి అప్పులపాలపై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఇన్‌ఫ్లుఎన్సర్లపై కేసులు నమోదు కావడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని,ఫేక్ లింక్స్‌తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి ఘటనలపై డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా ప్లాట్ఫామ్‌లలో సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన భయ్యా సన్నీ యాదవ్ (సందీప్) అను వ్యక్తి బెట్టింగ్స్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తూ యువతను బెట్టింగ్స్‌కి ఇన్ఫ్లుయెన్స్ చేస్తూ తను, తన ఫాలోవర్స్‌ని బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడం వలన అమాయకమైన యువత,ప్రజలు ఎవరైనా బాధితులు ఉన్నచో అట్టి ఆధారాలు తీసుకొని వచ్చి నూతనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలోని అతిపెద్ద సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన కొప్పుల వేణారెడ్డిని సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్‌తో పాటు సుధాబ్యాంక్ డైరెక్టర్ కక్కిరేని చంద్రశేఖర్‌లు సోమవారం స్థానిక మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ఉన్నారు.

21న ఇందిరా పార్క్ వద్ద ధర్నా

నవతెలంగాణ-గరిడేపల్లి

ఈనెల 21న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని గరిడేపల్లి పట్టణ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో సోమవారం జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ పిలుపుమేరకు హైదరాబాదులో తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాషా, మస్తాన్, నాగుల్ మీరా, శ్రీదేవి, భద్రమ్మ, లక్ష్మమ్మ, వెంకటమ్మ, భూలక్ష్మి, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు

సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

నవ తెలంగాణ-పెనపహాడ్



అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం ముందు 48గంటలు దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వెల్పేర్స్ పాల్గొన్న మొదటిరోజు వంట వార్పు కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాస్కరమ్మ. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, వివిధ మండలాల పాల్గొన్నారు.

పాఠశాల స్థాయి సైన్స్ ప్రయోగాల కార్యచరణ

నవతెలంగాణ-కోదాడ టౌన్

సోమవారం బాయ్స్ హైస్కూల్ కోదాడలో సూర్యాపేట జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు సారధ్యంలో పాఠశాల స్థాయి సైన్స్ ప్రయోగాలు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా సబ్బు తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో సైన్స్ విభాగం ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్బు తయారీ చేతుల పరిశుభ్రత వాషింగ్ మెటీరియల్ క్లీనింగ్ డిటర్జెంట్స్ తయారు చేయడంలో మేలుకోలను ప్రత్యక్షంగా నేర్పడాన్ని జిల్లా సైన్స్ అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయు డి. మార్కండేయ సైన్స్ విభాగం ఉపాధ్యాయులు ఈ.శ్రీనివాసరెడ్డి, డి. లింగయ్య, హేమలత, రాణి, సునీల, అశోక్ గౌడ్, ముక్తార్ విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలగిరి ఎస్సైగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి నూతన ఎస్సైగా సిహెచ్ వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఇన్‌చార్జి పాలన కొనసాగింది. కాగా నేడు సాధారణ బదిలిలో భాగంగా నల్గొండ విఆర్ నుండి సిహెచ్ వెంకటేశ్వర్లు తిరుమలగిరికి బదిలీపై వచ్చారు. కాగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యతో పాటు మండలంలో వివిధ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు. అలాగే నాటుసారా గంజాయి, నల్ల బెల్లం, పట్టిక, ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపడంతో పాటు ప్రజలు యువజన సంఘాల నాయకులు మహిళా సంఘాలు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు తమకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.


ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత

నవతెలంగాణ-తిరుమలగిరి

జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలోని రాఘవాపురం గ్రామంలో రైతు భరోసా, స్వయం సహాయక సంఘాలకు నిధులు, స్కిల్ యూనివర్సిటీలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ 500 రూపాయలకు వంట గ్యాస్ వంటి ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ సమావేశంలో మాట్లాడారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత వడదెబ్బ తీవ్రతపైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో భీమ్ సింగ్, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కుమార్,గ్రామ కార్యదర్శి సరిత, సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు, ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2లో 63వ ర్యాంక్.. ఘనంగా సన్మానం

నవతెలంగాణ-నూతనకల్



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ - 2 ఫలితాలలో రాష్ట్ర 63వ ర్యాంక్, గ్రూప్ 3 ఫలితాలలో రాష్ట్ర 91వ ర్యాంకు సాధించిన మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన మందడి శ్యామ్ సుందర్ రెడ్డి సోమవారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు సీపీఐ(ఎం), డివైఎఫ్ఐ నాయకులు సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో విఆర్వో ఫలితాలలో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించి గ్రూప్ 2,3 ల లో మంచి ఫలితాలు సాధించిన అతన్ని సివిల్ సర్వీసులలో మంచి ర్యాంకు సాధించే రాష్ట్రంతో పాటు దేశానికి కూడా ఉన్నత సేవలు అందించే ప్రభుత్వ అధికారిగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐలు బిక్కి గురువయ్య భిక్కి ఓంకార్, ప్రభుత్వ ఉపాధ్యాయులు అల్లిపురం దామోదర్ రెడ్డి బిక్కి రమేష్ సిపి(ఐ)ఎం జిల్లా నాయకులు పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డి, అల్లిపురం సంజీవరెడ్డి కూసు సైదులు తొట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నూతనకల్



మిషన్ భగీరథ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంటాక్ట్ వర్కర్స్ పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) అధ్యక్షులు ఎల్.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల మిషన్ భగీరథ ప్లాంట్ ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. జీతభత్యాల కోసం ప్రతిసారి ధర్నాలు ఆందోళన నిర్వహించడం పరిపాటిగా అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలల నుండి వేతనాలు చెల్లించకపోతే కుటుంబ పోషణ భారంగా మారిందని, తమ భార్యలు పనిచేసి డబ్బులు ఇస్తే మేము పెట్రోల్ పోసుకొని డ్యూటీలు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నది నీ వెంటనే స్పందించి జీతాలను విడుదల చేయాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మొగుళ్ళ గోపాల్, ప్రధాన కార్యదర్శి బత్తుల హరికృష్ణ, కూసు ఉప్పలయ్య, అనంతుల చంద్రయ్య, గంట రామ కృష్ణ,సైదులు,రాము, శేఖర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట

నవ తెలంగాణ-సూర్యాపేట

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో మార్చి 10 నుండి 16 వరకు పట్టణంలో నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 16 వరకు ప్రజాసమస్యల పరిష్కారానికై సర్వే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ సర్వే సందర్భంగా పట్టణంలో అనేక సమస్యలు పార్టీ దృష్టికి వచ్చిందన్నారు. పట్టణంలో శివారు ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. అనేక వార్డులలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధిలైట్లు, త్రాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో దోమలు విపరీతంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ లు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, మేకన బోయిన శేఖర్, మద్దెల జ్యోతి, వీరబోయిన రవి, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, 3 టౌన్ కార్యదర్శి చెట్లంకి యాదగిరి, పార్టీ రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మేకన బోయిన సైదమ్మ, మందడి రామ్ రెడ్డి, కోట సృజన, కంచు గట్ల శ్రీనివాస్, నారాయణ వీరారెడ్డి, అర్వపల్లి లింగయ్య, పందిరి సత్యనారాయణ రెడ్డి, కామ్రేడ్ శ్రీనివాస్, రెడ్డి మోహన్ రెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, గుండాల పుల్లయ్య, ఒట్టే ఎర్రయ్య కప్పల సత్యం, బుద్ధ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి

ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

తిరుమలగిరి: ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. సోమవారం తిరుమలగిరి మండల తహసీల్దార్‌కు మెమొరాండం సమర్పించి మాట్లాడారు. ఈ ప్రాంతంలో శ్రీరామ్‌సాగర్ కాల్వ నీటిని నమ్ముకొని రైతాంగం వరి పొలాలను నాట్లు వేసినారని నీరు సక్రమంగా సకాలంలో రానందున పొలాలు ఎండిపోయి రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎండిపోగా మిగిలిన పొలాలను కాపాడటానికి నీటిపారుదల అధికారులు రాష్ట్ర ప్రభుత్వం శ్రీరాంసాగర్ నీటిని ఇప్పటినుండి కనీసం నెలరోజుల పాటు నిర్విరామంగా విడుదల చేసి రైతుల్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కడియం లింగయ్య, కడారి లింగయ్య, చిత్తలూరు సోమయ్య, పానుగంటి శ్రీను, పులిమామిడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు



కోదాడ టౌన్..

సంక్షేమ పథకాల పేరుతో అనేక వాగ్దానాలు చేసి వాగ్దాన అమల్లో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన సామూహిక నిరాహార దీక్షను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో సమస్యలు ఎదురవుతున్నాయని సాగునీరు త్రాగునీరు అంతరగడ్డ రోడ్లు లింకు రోడ్లకు పేరుతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా, మండల కమిటీ సభ్యులు మల్లెల వెంకన్న, వీరబోయిన సైదులు, శాఖ కార్యదర్శి అనంతయ్య వీరబాబు, పప్పుల విజయ్ పాల్గొన్నారు.

చిలుకూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనదని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష నిర్వహించి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ కి అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని పూర్తిగా అమలు చేయలేదన్నారు మండలంలోని 17 గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం విచారకరమన్నారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహరావు సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, బేతవోలు కార్యదర్శి పిల్లి వీరమల్లు, ఏగడి లింగయ్య, యాదాల వీరస్వామి ,భాష్యం వీర మల్లయ్య, గడ్డపాటి కిరణ్, గట్టు లింగయ్య, తురక నాగేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరు


అర్వపల్లి: ప్రజాసమస్యలపై సీపీఐ(ఎం) అనునిత్యం పోరాటం చేస్తుందని, అందుకు ప్రజలంతా సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపభూయిష్టంగా ఉన్నదని మురికి కాలువలను తీయకపోవడంలో దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాలు వస్తున్నాయని అదేవిధంగా గ్రామంలో మంచి నీటి సమస్య నెలకొన్నది అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శికి మెమోరండం మేము రెండు మనం అందజేశారు . గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జ శ్రీను, జాజిరెడ్డిగూడెం కార్యదర్శి కొమ్ము విజయకుమార్, మండల కమిటీ సభ్యుడు శిగ వెంకన్న, పగిడిమర్రి శేఖర్, సిగ శ్రీనివాస్, శిగ రవికుమార్, సిగ



అర్వపల్లి..

వినయ్, శిగ శ్రీకాంత్, చెన్న బోయిన గంగయ్య, బూర్గుల లలిత తదితరులు పాల్గొన్నారు.

మునగాల: మండల కేంద్రంలో అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్ ఇండ్లను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేసి పేదలకు పంచాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మునగాలలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి మునగాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కారించాలని కోరుతూ మార్చి 26న సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో ప్రజలు



మునగాల..

అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శులు కిన్నెర వెంకన్న, గడ్డం వినోద్, ఇటికాల వెంకులు, నెమ్మాది రాములు, సిరపంగి కోటయ్య, మిట్టగనుపుల వెంకయ్య, డాకూరి బంగారమ్మ పెడమర్తి ఎల్లమ్మ పాల్గొన్నారు.

చివ్వెంల: రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఇట్టమళ్ళ స్టాలిన్, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న అన్నారు. ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వేలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో సభలు నిర్వహించి



చివ్వెంల..

సంక్షేమ పథకాలకు పేర్లు ప్రకటించడంతో సరిపోదని వెంటనే అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, పెన్షన్ లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని యెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బచ్చలకూర రామ్ చరణ్, మండల కమిటీ సభ్యులు పల్లేటి వెంకన్న, నాశ బోయిన భూషయ్య పల్లెటి నాగమ్మ, పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి పెండెం నాగమణికి వినతిపత్రం అందజేశారు. అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం పార్టీ మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధానంగా గ్రామ మధ్యలో కాలవ ఉండటం దానిలో డ్రైనేజీ మీరు మొత్తం కలలోకి రావడంతో చుట్టుపక్కల ఉన్న ఇండ్లవారికి దుర్వాసన



గరిడెపల్లి..

వస్తుందని, స్థానికంగా 11 కెవి విద్యుత్ లైన్ గ్రామాల్లోని సుమారు 20 మందికి చెందిన గృహాల మీదుగా ఉండటంతో గాలి వాన వచ్చినప్పుడు పిడుగులు పడిన సందర్భాల్లో వైర్లు తెగి ఇళ్లపై పడే అవకాశం ఉందని ఈ ప్రమాదాన్ని గుర్తించి అధికారులు గ్రామ శివారు నుంచి 11 కెవి విద్యుత్తు లైను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీరస్వామి, పెంటయ్య ప్రమీల, వెంకమ్మ బిక్షం, పాపమ్మ, అమీనా, సైదమ్మ, కిరణ్, చంద్రకళ, పద్మ వెంకటరమణ, పెంటమ్మ, మేరమ్మ, లక్ష్మి, అగ్నిసు, అహ్మద్ బి, అరవిందు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

మంగళవారం | మార్చి 18, 2025 | www.navatelangana.com

మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌ను సోమవారం హైదరాబాదులో ఆయన నివాసం వద్ద మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు నియోజకవర్గంలో కాంగ్రెస్ పాలనలో ప్రజాభివృద్ధి కుంటు పడిందని, భవిష్యత్ కార్యాచరణ చేపట్టాలని, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృత నిశ్చయంతో పని చేయాలని సూచించారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం, ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఆదివారం వరికుప్పల ఎల్లయ్య కుమారుని వివాహ వేడుకలో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ పాల్గొని, నూతన వధువు వరులను ఆశీర్వదించారు. రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏమాల ఏలేందర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ డైరెక్టర్ ఎండి నసిరుద్దీన్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎండిన వరిపంటలను పరిశీలించకపోతే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రైతుల ఎండిన వరిపంటలను పరిశీలించకపోతే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐ కేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్లేపు అడివయ్య, బేజాడికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కాచారం, సాధువెల్లి గ్రామాల్లో ఎండిపోయిన పంటలను ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ఎండిపోయిన బాధిత రైతులను, వారి వరి చేల్లను పరిశీలించగా కన్నీళ్లు, పెడ బొబ్బలు తప్ప చేసేదేమీ లేక నిలువునా కుమిలి ఏడుస్తున్నారని, గుండెలు అవిసేలా రోదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు నేడు వేలాది ఎకరాలలో పంటను కోల్పోతే పట్టించుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మరింత కష్టాలకు, ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ప్రజా సంఘాల నాయకులు బర్మ బాబు, వగ్గు మల్లయ్య, సుంచు రాములు, పారెల్లి మల్లయ్య, పారెల్లి చంద్రయ్య, పారెల్లి వెంకటయ్య, వంటేరు రాంరెడ్డి, విజయకుమార్, పారెల్లి సుధాకర్, పారెల్లి వీణ, మేకల వెంకటేష్, పాకాల నరేష్, గడ్డం మంకయ్య చిరబోయిన కొమరయ్య, సంపత్,జాలిగం మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



23న రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ

నవతెలంగాణ-చౌటుప్పల్

స్వాతంత్ర్య సమరయోధులు షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 94వ వర్థంతి సందర్భంగా ఈ నెల 23న కందాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 23 వరకు భగత్‌సింగ్ విద్యార్థి, యువజన ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 23న స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో రక్తదాన శిబిరం, గ్రామాల్లో బైక్ ర్యాలీలు, కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈశిబిరాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుడ్డేటి సుర్జీత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు టీగుళ్ల శ్రీనివాస్, నాయకులు రత్నం శ్రీకాంత్, రుద్రగోని మధు, వరుణ్, విక్రమ్, పోలేపల్లి మల్లేశ్, నవదీప్, సాయిచరణ్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక ట్రస్టు చైర్మెన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో సోమవారం గ్రామానికి చెందిన ఆరెళ్ల కిష్టయ్య కుటుంబసభ్యులకు రూ.50 వేల ఆర్థికసాయాన్ని ట్రస్టు కార్యదర్శి ఖయ్యూమ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల నర్సింహా, కిష్టయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన నరేందర్

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సురారం రాజు మాదిగ,బాలెంల నరేష్ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షా కార్యక్రమానికి టీవీఎంఎస్ వ్యవస్థాపకుడు బాలెంల నరేందర్ సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ మాదిగల జనాభా ప్రాతిపదికన ప్రకారం 11 శాతం రిజర్వేషన్ ఇయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకో విషయాన్ని ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తూ మాదిగ ఉపకులాలను విభజించిన తర్వాతే గ్రూప్స్ ఫలితాలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధికార ప్రతినిధి పనుమటి సతీష్,మాజీ మండల అధ్యక్షుడు గజ్జెల్లి రవి, డప్పు కళాకారుల సంఘం అడ్డగూడూర్ మండలఅధ్యక్షుడు బాలెంల డప్పు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితో లక్ష్మీదేవికాల్వ పల్లెవెలుగు బస్సు పునరుద్ధరణ


నవతెలంగాణ-అడ్డగూడూరు

సూర్యాపేట డిపో పల్లెవెలుగు బస్సు ఉదయం 9 గం ,లకు తిరుమలగిరి నుంచి బయల్దేరి అనంతారం, చిర్రగూడూరు, చౌల్లరామారం అడ్డగూడూరు మండలకేంద్రం మీదుగా ధర్మారం, లక్ష్మీదేవికాల్వ గ్రామానికి 9:45కు చేరుతుందని మండలవాసులు సోమవారం పేర్కొన్నారు. లక్ష్మీదేవికాల్వ నుండి 10 గంటలకు బయల్దేరి సూర్యాపేటకు 12:20కి చేరునని, 12:30కి సూర్యాపేట నుండి బయల్దేరి 2:30 కి లక్ష్మీదేవికాల్వ,తిరుమలగిరికి వెళ్లి మళ్ళీ 4:10కి లక్ష్మీదేవికాల్వకు వస్తుంది. ఇక్కడి నుండి 5 గంటలకు తిరుమలగిరి చేరును. ఈబస్సు పునరుద్ధరణ పట్ల మండల వాసులు ఎమ్మెల్యే మందుల సామేలుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈబస్సు సర్వీసు మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని దుబ్బాక గ్రామ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, కంబాల శివలీలా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టెస్ట్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండాలప్రసాద్, కంబాల శివలీల, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు భవానీ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ కార్యదర్శి గుండాల అనిల్ కుమార్, అధ్యక్షులు కంబాల పల్లి మస్త్యగిరి, మాజీ డీవైఎఫ్ఐ గ్రామ ఆధక్షులు గాదె రాజకుమార్, నాయకులు, గాదె పరమేష్, కంబాలపల్లి శ్రీశైలం, భగత్‌సింగ్ యువనాయకులు నవీన్‌కుమార్, కొమ్ము నాగరాజు, లింగస్వామి, రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



యాదాద్రి డీసీపీని కలిసిన దాసరి తిరుమలేశ్

నవతెలంగాణ-మోత్కూర్



జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీగా వచ్చిన అక్షాంశ్‌యాదవ్‌ను సోమ వారం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరితిరుమలేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో బర్రె సుదర్శన్, సభ్యులు రమేష్ పాల్గొన్నారు.

రిటైర్డ్ అయిన టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షకార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రిటైర్డ్ అయిన టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ.లక్ష చొప్పున వెంటనే చెల్లించాలి చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీల సమస్యను పరిష్కరించాలని కోరుతూ 17, 18 వ తేదీలలో వంటవార్పు మహాధర్నాలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడీ ఐసీడీఎస్ వ్యవస్థలో 50 ఏండ్ల నుండి చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తూ మాతా శిశు మరణాలను తగ్గించి, దేశం ఆర్థిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. పీఎం శ్రీ పథకం ఎన్ఈపీ నూతన జాతీయ విద్యా విధానం అమలు చేసి టీచర్లను హెల్పర్స్ ను ఇంటికి పంపించడానికి ప్రయత్నాలు చేయడమంటే ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేయడమేన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యావిధానం చట్టం అమలు చేయాలని చూస్తున్నదని విమర్శించారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు స్వప్న, సిలువేరు రమాకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నదని, ఇవన్నీ అమలు జరిగితే రాష్ట్రంలో క్రమంగా ఐసీడీఎస్ బలహీనపడి శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉన్నదన్నారు. పేద ప్రజలతోపాటు అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్స్‌కు నష్టం కలిగించే ఈ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని ,మొబైల్ అంగన్వాడీ సెంటర్ రద్దుచేసి ఐసీడీఎస్ సేవలను పాతపద్ధతిలోనే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధమ్మ, సునీత, వసంత, ఉమా, పద్మ, ప్రమీల షాహిదా, రుక్మిణి, కళ్యాణి, మంజుల, లక్ష్మి పాల్గొన్నారు.



ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరుబాట



బీబీనగర్‌లో..

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరుబాట సోమవారం ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా,అవ్వారు రామేశ్వరి, గోశిక కరుణాకర్ అన్నారు. సోమవారం వారు 18,14,16 వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్‌నగర్ ఏరియాలో నల్లా నీరు రాక నెలలు గడుస్తున్నా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఐదు రోజులకోసారి ట్యాంకర్ ద్వారా ఇంటికి మూడు డ్రమ్ముల చొప్పున నీటిని మున్సిపల్ సిబ్బంది పోయడం వల్ల కుటుంబాలకు నీరు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హనుమాన్‌నగర్ ప్రాంతంలో మరమ్మతులకు వచ్చిన బోర్లను రిపేర్ చేసి కాలనీ వాసులకు నీటిని సరఫరా చేయాలని డిమాండ్‌చేశారు. తంగడపల్లి రోడ్డు నుండి మురుగుకాల్వ మీద కబ్జా చేసిన ఇంటిని కూల్చివేసి మురుగుకాల్వ నీరు యథావిధిగా వెళ్లే విధంగా చూడాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. చౌటుప్పల్ హైవే ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా సర్వీసు రోడ్డులో నిర్మిస్తున్న డ్రయినేజీ నాణ్యతాలోపాలను సరి చేయాలన్నారు. త్వరగా నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు బండారు నర్సింహా, భావండ్లపల్లి స్వామి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్‌డి.జానీ, హరీశ్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలి

భూదాన్‌పోచంపల్లి : మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలోని మౌలిక.సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో భీమనపల్లి గ్రామంలో డ్రయినేజీని పరిశీలించి మాట్లాడారు. కొన్ని రోజులుగా డ్రయినేజీ సమస్యను పరిష్కరించలేదని స్థితిలో అధికారులు ఉన్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించి ఇబ్బందులు జరగకుండా చూడాలని కోరారు. ఓల్డ్ ఎస్సీ కాలనీలో రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల మధు,కలుకూరి భిక్షపతి మల్లేష్ భిక్షపతి లలిత బోరమ్మ ఇందిరమ్మ శంకరమ్మ. తదితరులు పాల్గొనారు.

కనుముక్కల గ్రామంలో నీటి సమస్యలను పరిష్కరించాలి

మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో గల రేగులగుంట కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 రోజులుగా రేగులకుంట గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. సుమారు 15 ఇండ్లకు నీరు సరిగా రావడంలేదని,ఆ కాలనీకి కూడా నూతన పైపులైన్లను ఏర్పాటు చేసి నల్ల కలెక్షన్ ఏర్పాటు చేయాలని కోరారు పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ వెంటనే నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో జంగయ్య, పుష్పలత, పురుషోత్తం, సుకునమ్మరెడ్డి,భూపాల్‌రెడ్డి, ఆయిల్‌రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

మోటకొండూరును కరువు మండల గా ప్రకటించాలి

మోటకొండూరు : మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, మండల వ్యాప్తంగా ప్రభుత్వ అధికారులు ఎండిపోయిన పంటలను పరిశీలన అంచనా వేసి ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీసభ్యులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని గిరిబోయినగూడెం సాగునీరందక ఎండిపోయిన విద్యాధర్‌రెడ్డి,పీసరి వెంకటరెడ్డి,పన్నాల దేవేందర్‌రెడ్డి పంటపొలాలను సీపీఐ(ఎం) పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీరుందక ఎండిన వరిపంటను మండలవ్యాప్తంగా ప్రభుత్వ అధికారులు పంట పొలాల వద్దకు వెళ్లి పరిశీలన చేసి పంట అంచనా వేసి నష్టపరిహారం రూ.50వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఒక్కో రైతు ఎనిమిది ఎకరాలు, నాలుగు ఎకరాలు, ఐదు ఎకరాలు పంట పెడితే అందులో రెండు ఎకరాలు, ఎకరం మాత్రమే పారుతుందన్నారు. మిగతాదంతా ఎండిపోయిందన్నారు. దీంతో పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు వడ్డేబోయిన మహేందర్, రైతు సంఘం నాయకులు వంగపల్లి సాయిలు, కొల్లూరిరమేష్, మారబోయిన ఉప్పలయ్య, పీసరి వెంకటరెడ్డి,సుధాకర్, విద్యాధర్‌రెడ్డి, నాగరాజు, వరప్రసాద్ ,నగేష్, శ్రీహరి. చీరాలఉపేందర్‌బాబు, బందెలపోచయ్య, యాదయ్య, బరిగెల వీరయ్య, పీసరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయరావుపేటలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని వినతి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

భువనగిరికలెక్టరేట్ : బీబీనగర్ మండలం రాయరావుపేటలోని సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో ఆ గ్రామంలో ఇంటి జాగా లేని పేదలకు ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేయాలని,రాయరావుపేటలోని సర్వే నెంబర్ 30, 31 భూమిలో అర్ధరాత్రి మట్టిని తీసుకెళ్తున్న మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బీబీనగర్ తహసీల్దార్ ఆఫీస్ వద్ద సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం భువనగిరి ఆర్డీవో ఆఫీస్‌లో ఆర్డీవో కృష్ణారెడ్డికి, జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంతరావుకుపై రెండు అంశాలపై వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 1999లో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు రాయరావుపేట లోని సర్వే నెంబరు 178 లో పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చారన్నారు. మౌలిక సదుపాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో అప్పుడు ఇండ్ల నిర్మాణం చేపట్టలేకపోయారు. అప్పటినుండి అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా సమస్య పరిష్కారం కానందున 2021లో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి గుడిసెలు వేద్దామని అనుకున్న సమయంలో అప్పటి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్‌రెడ్డి అక్కడ పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఇట్టి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తామని బోర్డు నాటారు తప్ప డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేయలేదన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజాపాలన సందర్భంగా ఏర్పాటు చేసిన రాయరావుపేట గ్రామసభలో దరఖాస్తులు పెట్టుకున్న వారిలో మొదటి విడతగా సొంత జాగా ఉన్న వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. ఇంటి స్థలం లేని పేదలు ఆందోళనకు గురవుతున్న పరిస్థితుల్లో సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా ఆదివారం ఆ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నారన్నారు. విషయం తెలుసుకున్న బీబీనగర్ తహసీల్దార్, ఎస్సైతో పాటు రెవెన్యూ, పోలీసు సిబ్బంది వచ్చి వేసిన



మోటకొండూరులో..

గుడిసెలను తొలగించారన్నారు. అందుకే ఈరోజు రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో నుంచి కలెక్టర్ వరకు రాయరావుపేట పేదలకు సంబంధించిన సమస్యను వివరించి వినతిపత్రాలు సమర్పించామన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని, వచ్చే ఏప్రిల్ నుండి మరో 3500 ఇండ్లు మంజూరు కానున్నాయని రెండో విడతలో రాయరావుపేటలో ప్రభుత్వభూమి ఉన్నదన్నారు. కనుక సొంత జాగా లేని పేదలందరికీ అక్కడ కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఒవల్దాస్ సతీష్, గద్దె రాజు గద్దె యాదగిరి, శివాని, విజయ, పోరుబోతుల అనూష, రంగ శారద, రంగ చిత్తం కుమార్, గాడి కృష్ణ,



భువనగిరిలో..

పోరుబోతుల గణేష్, పసుపుల అరుణ్, బండ యాదగిరి, గంగదారి కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాయరావుపేటలోని సర్వే నెంబర్ 30, 31 భూమిలో అర్ధరాత్రి మట్టి తోవ్వుకెళ్ళుతున్న మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 ఏండ్ల కింద పై సర్వే నెంబర్లలో రాయరావుపేట, జమీలాపేట గ్రామాలకు చెందిన ఆరుగురు గొర్ల కాపరులకు గొర్రెలు, మేకలు మేపుకోవడం కోసం పట్టాలిచ్చిందని గుర్తు చేశారు. ఆభూమి నుండి అర్ధరాత్రి దొంగ చాటున 15, 20 లారీలను పెట్టి తెల్లవారుజాము వరకు 60, 70 ట్రిప్పులు మట్టిని తొవ్వుకెళ్ళుతున్న పరిస్థితి ఉందన్నారు. అడ్డము వచ్చిన వారిని బెదిరిస్తూ మాకు ప్రభుత్వ పెద్దల అండ ఉందని, వారికే ఈ మట్టిని చేరవేస్తున్నామని దబాయిస్తున్నారన్నారు. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో మా పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మట్టి తవ్వకం వల్ల నష్టపోతున్న పక్క భూమి రైతులు కలిసి మట్టి లోడు లారీలను అడ్డుకోవడం జరిగిందన్నారు. ఆ సమయంలో తహసీల్దార్ ఫోన్ లేపకపోవడం అనుమానాలకు తావిస్తుందని తెలిపారు. ఎందుకంటే అంతకు గంట ముందు శ్రీనివాస్ జరుగుతున్న విషయాన్ని తహసీల్దార్‌తో మాట్లాడారు. మీరు వెళ్లి



చౌటుప్పల్‌లో..

అడ్డుకోండి పోలీసులకు ఫోన్ చేశాను, పోలీస్ వెహికల్ వస్తుందని చెప్పారు. తీరా అక్కడికి వెళ్లి మట్టి లారీలను ఆపి వారితో వాగ్వివాదం జరుగుతున్న సమయంలో ఫోన్ చేసినప్పుడు తహసీల్దార్ స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఒవల్దాస్ సతీష్, బండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలి

బీబీనగర్ : మండలంలోని రాయరావుపేట గ్రామంలో సర్వే నెంబర్ 30 , 31 ప్రభుత్వ భూమిలో అర్ధరాత్రి అక్రమంగా మట్టి తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వం డిమాండ్ చేశారు ,సోమవారం నాడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ(ఎం) పోరాటంలో కార్యక్రమంలో భాగంగా ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం భువనగిరి ఆర్డీవో ఆఫీస్‌లోతో పాటు కలెక్టర్ ు హనుమంతరావుకు రెండు అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రాయరో పేట గ్రామంలో సర్వేనెంబర్ 178 లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు, మౌలిక సదుపాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో ఇండ్ల నిర్మాణం చేపట్టలేకపోయారని, అప్పటినుండి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా సమస్య పరిష్కరించలేదన్నారు. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వ ప్రజాపాలన సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . సర్వే నెంబర్ 30 ,31 భూముల్లో అర్ధరాత్రి అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తూ రోజుకు 60 నుంచి 70 మట్టి ట్రిప్పులు తరలిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి గాడి శ్రీనివాస్ ,మండల కార్యదర్శివర్గ సభ్యులు ఓవల్‌దాస్ సతీష్,బండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని సర్వాయి పాపన్న మోపు దెబ్బ యాదాద్రి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథంగౌడ్ అన్నారు. ఈనెల 21న ఒక్కరోజు దీక్ష పోస్టర్ ను సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పల్సం సోమన్నగౌడ్ పోస్టర్‌ను మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వంగా సదానందంగౌడ్,మోర్ల ఏడుకొండలగౌడ్, ఆలేరు మండల అధ్యక్షులు పోతుగంటి సంపత్ గౌడ్,ఎర్ర జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్,జగదీశ్‌రెడ్డిల దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మోత్కూరు

శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా మోత్కూర్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజుగౌడ్, మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డిపై,మంత్రులపై, ఎమ్మెల్యేపై, కాంగ్రెస్ నాయకులపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మోత్కూర్ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్,మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి,పాటిమట్ల, సదర్శపూర్,దతప్పగూడెం, పనకబండ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య, పల్లెర్ల భాస్కర్, తిప్పర్తి రాయప్ప, బత్తిని ధర్మయ్య, మెరుగు నర్సింహా రెడ్డి,బర్రె కిష్టయ్య, పల్లపు సమ్మయ్య, డెంకాల నరేష్, గుండు యాదగిరి, వెంకట్‌రెడ్డి,శ్రవణ్ పాల్గొన్నారు.



జర్నలిస్టులపై అనుచితవ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు జర్నలిస్ట్ లపై ఆదివారం రోజు రాత్రి సోషల్ మీడియా లో అనుచిత వ్యాఖ్యలు చేసిన పర్శ నరేష్, భాస్వరాజు అనిల్ తదితరులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, మండల కేంద్రంలో సోమవారం ఆలేరు ప్రెస్ క్లబ్ తరపున ఎస్ఐ రజినీకర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. జర్నలిస్ట్ లని ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో గానీ, బహిరంగంగా గాని వర్కింగ్ జర్నలిస్ట్ లను అవమాన పరుస్తూ కించపరిచే వ్యాఖ్యల పై సహించేది లేదన్నారు. జర్నలిస్ట్ సంఘాలు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎండి కుర్షిత్‌పాషా, మొరిగాడి మహేష్, జూకంటి అనిల్, ఎర్రజాన్సన్, ఎండి షానుర్‌బాబా, సామల సిద్దులు, ఆరే భానుప్రసాద్, తోటమల్లయ్య, మల్లెలకల రవి, కూళ్ల సిద్దులు,వంగరిశివకుమార్, సీసాసాయికుమార్, బైరివిశ్వనాథంగౌడ్, గుండు మహేందర్, గుండు మధు, చింతకింది వెంకటేశ్వర్లు, ఎలగల శ్రీను, కొంతం సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కుంభంకు ఆహ్వానపత్రిక అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని మాందాపురంలో దాతల సహకారంతో నిర్మించిన శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామీ ఆలయంలో సోమవారం నుండి గురువారం వరకు 17 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో నిర్వహించనున్న స్వామివారి కల్యాణానికి హాజరు కావాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సోలిపురం సాగర్‌రెడ్డి, పలుసం నవీన్, కుసంగిస్వామి, కుసంగిరాములు, దేశపాకబాబు, పలుసం శివ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మార్చి 18, 2025 | www.navatelangana.com

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ -కట్టంగూర్

మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 18 ఏళ్ల తర్వాత సోమవారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. స్నేహితులతో జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, ఫారూక్,మంజులత, శ్రీరంజని, హైమవతి తో పాటు విద్యార్థులు విక్రమ్, సురేష్, రమేష్, రాములు, సత్యనారాయణ, కీర్తి, వాణిశ్రీ, అనిత, నాగలక్ష్మి, చంద్రశేఖర్, రఘువరన్ పాల్గొన్నారు.

యువత స్వయం శక్తితో ఎదగాలి

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి



యువత చదువులతో పాటు ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృథాగా ఉండకుండా స్వయం శక్తితో ఎదగాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమా వాత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మంచినీటి ప్యూరిఫైడ్ ఫిల్టర్ బెడ్ ను ప్రారంభించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు వృథాగా ఉండకుండా యువత ఏదో ఒక స్వయం ఉపాధి పనిని ఎంచుకోవాలని అన్నారు. గ్రామంలో మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్, మాజీ రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, తులసి రామ్ నాయక్, ఈ అభిషేక్ నాయక్, రమేష్ నాయక్, కే. వెంకటేష్, పంది హరికృష్ణ, పరమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు, యువకులు ముందుకు నడవాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

విద్యార్థులు, యువకులు డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ వర్థంతి సందర్భంగా ఆయా సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం జిల్లాకేంద్రంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ వర్థంతి సందర్భంగా భగత్ సింగ్ స్మారక ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులను యువకులు భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ముందు కు వచ్చి పోరాడాలని



పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భగత్ సింగ్ లాంటి గొప్ప దేశభక్తి గల నాయకుడి జీవిత చరిత్రలను పాఠ్య పుస్తకాల్లో నుంచి పూర్తిగా తొలగించడం కోసం కంకణం కట్టుకుందని అన్నారు. గల్లి స్థాయి లో కూడా త్యాగాలు చేయని వాళ్లను ఢిల్లీ స్థాయిలో ప్రచారం చేస్తున్నాయి పాలక ప్రభుత్వాలు భగత్ సింగ్ లాంటి చరిత్రలను ప్రచారం చేయడానికి జంకుతున్నాయని విమర్శించారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు యువకులు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల జిల్లా కార్యదర్శులు ఖమ్మంపాటి శంకర్, మల్లం మహేష్ , జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్,కుర్ర సైదా నాయక్, గుండాల నరేష్, పతాని శ్రీను ,కట్ట లింగస్వామి, మిర్యాల భరత్, కోరే రమేష్, బుడిగ వేంకటేష్ ముస్కు రవీందర్,పాలది కార్తీక్, మారుపాక కిరణ్, రవి , కావ్య, స్పందన, జగదీష్,జగన్ నాయక్, మాలికంటి చంద్ర శేఖర్, దండేంపలి లక్ష్మణ్, సంపత్,నరేష్, ,తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి తక్షణం రూ.500 కోట్లు కేటాయించాలని, ,ఎండిపోతున్న పొలాలకు సాగునీరు అందించడానికి మల్లన్నసాగర్ ద్వారా ఒక టీఎంసీ నీళ్ల బస్వాపురం ప్రాజెక్టు తేవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టీఎన్జీఓ భవన్, భువనగిరిలో బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి ఈ బడ్జెట్ సమావేశాల్లో రూ. 500 కోట్లు కేటాయించాలని కోరుతూ సీపీఐ(ఎం) భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 10 మండలాలు 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే అత్యంత కీలకమైన బస్వాపురం ప్రాజెక్టుకు ప్రభుత్వంనిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని కోరారు. 500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న తిమ్మాపురం, లప్పనాయక్‌తండా, చౌకులతండా గ్రామ ప్రజలకు ఇండ్లకు, భూములకు పరిహారంతో పాటు నూతన గ్రామాల నిర్మాణం పూర్తవుతుందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, మదర్ డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ సర్పంచులు కొండ స్వామి, ఎదునూరు మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయకృష్ణ, ప్రజాసంఘాల నాయకులు కొండఅశోక్, గంధమల్ల మాతయ్య, ఎల్లయ్య, వడ్డెబోయిన వెంకటేష్, రాంపల్లి వెంకటేష్, శీలంస్వామి, నకిరేకంటి బాలయ్య ఏ. ఐలయ్య, నారాయణరెడ్డి, వి.రాంబాబు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష , కార్యదర్శులుగా నరేష్, వంశీకృష్ణ

నవతెలంగాణ -మునుగోడు

డీవైఎఫ్ఐ మునుగోడు మండల నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో జరిగిన తొమ్మిదవ మండల మహాసభలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బొడ్డుపల్లి నరేష్, మండల ప్రధాన కార్యదర్శిగా యాసరాని వంశీకృష్ణలను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కట్ట వెంకన్న, యాట వంశీ, చినగొని గణేష్, చరణ్,సహాయక కార్యదర్శులుగా ఎర్ర మహేందర్, పరసగోని లింగస్వామి, యాట శ్రీకాంత్, వీరితోపాటు మరో 8 మంది తోటి కమిటీ ఎన్నుకున్నారు. అనంతరం నరేష్,వంశీకృష్ణ మాట్లాడుతూ మునుగోడు మండలంలో స్థానిక, యువజన, విద్యా సమస్యల మీద పనిచేస్తామని తెలిపారు.



అక్రమ పౌతి మార్పిడి రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

అక్రమ పౌతి మార్పిడి రద్దు చేయాలని కోరుతూ కట్టంగూరు మండలం చెరువు అన్నారం గ్రామానికి చెందిన వంగూరి రామ్మూర్తి, వంగూరి రవి కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టంగూరు మండలం చెరువు అన్నారం రెవెన్యూ పరిధిలో వంగూరు చంద్రయ్య తండ్రి రామయ్య పేరు మీద ఉన్న పట్టా భూమిని దొంగ డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ లేకుండా అబద్ధపు స్టేట్మెంట్ తీసుకొని ప్రస్తుత డిప్యూటీ తహసిల్దార్ వేరే ఒక వ్యక్తి అయినా అదే గ్రామానికి చెందిన వంగూరు సైదులు తండ్రి సోములు సర్వే నెంబర్లు 155,155-1-20 ఏ లో 1- 23, 157ఏ 2-10,161-ఏ 027,162-018 మొత్తం విస్తీర్ణం6-18 ఎకరాల ఉందన్నారు. ఈ భూమిని 30-9-2022 నాడు అక్రమ పౌతిని వంగూరి సైదులు తండ్రి సోములు పై చేశారన్నారు. అక్రమ పౌతిని ని రద్దు చేసి మా అమ్మ వంగూరు లక్ష్మమ్మ భర్త చంద్రయ్య పౌతి చేయాలని కోరారు.

సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చౌటుప్పల్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం దేవాలయ ఆవరణలో ఘనంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి చైర్మెన్, ధర్మకర్తలను ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన చైర్మెన్‌గా బొబ్బిళ్ళ మురళి,ధర్మకర్తలుగా కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక మాజీ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి పబ్బు రాజుగౌడ్,మాజీ జెడ్పీటీసీ చిలుకూరు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చిక్క నరసింహ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మోగుదాల రమేష్‌గౌడ్, బడుగు మాణిక్యం, ముత్యాల భూపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ సందగల్ల విజయ,బొడిగె అరుణ బాలకృష్ణగౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మంచి కంటి భాస్కర్ గుప్తా సోమవారపు సత్తయ్య గుప్తా పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ దారుణ హత్య



నవతెలంగాణ-నూతనకల్

మాజీ సర్పంచ్ దారుణ హత్యకు గురైన ఘటన మండలంలోని మిర్యాల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య(65) తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి వస్తుండగా గ్రామంలోని ముత్యాలమ్మ గుడి సమీపంలో కొంతమంది కాపు కాసి గొడ్డలితో దాడి చేశారు. దీంతో తీవ్ర గాయాలై రోడ్డు పక్కన గోతిలో పడి ఉన్నాడు. అటుగా వెళుతున్న గొర్రెల కాపరులు చూసి గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు 108 వాహనం ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రాజకీయ ఆధిపత్య హత్య జరిగినట్లు సూర్యాపేట డీఎస్పీ రవి తెలిపారు. మృతుని కూతురు అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధి హామీలు ఎన్ఎంఎంఎస్ విధానం రద్దు చేయాలి

- వృకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ- చింతపల్లి



ఉపాధి హామీలు ఎన్ఎంఎంఎస్ విధానం ఉండడం మూలంగా పనిచేసిన కూలీలకు నెట్టు పనిచేయకపోతే ఒక రోజు కూలి పోవడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులను పరిశీలించి, వారి ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో నెట్ సరిగా పనిచేయకుంటే ఆరోజు కూలీల శ్రమ వృథా అవుతుందని అలా నష్టపోకుండా ఉండాలంటే పనిచేసిన కూలీలందరికీ మాస్టర్ రాసి హాజరు వేయాలని డిమాండ్ చేశారు. క్యూబిక్ మీటర్, రేటు పెంచి కొలతలు లేకుండా వేతనాలు ఇవ్వాలని అలాగే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్ ఎం ఎస్, క్యూబిక్ మీటర్ తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల పని ప్రదేశంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు పని ప్రదేశంలో కూలీల ఫోటోలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేట్ మస్టర్ అప్లోడ్ చేస్తేనే వేతనాలు బ్యాక్ అకౌంట్లో వస్తాయి ఇది చట్ట వ్యతిరేకమైన చర్యని అన్నారు. పనిచేసే వాచర్లకు 300 రోజుల పని కల్పించాలని రోజు ఉపాధి కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి 200 రోజులు పని ఇచ్చే పద్ధతుల్లో చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రం డిసభ్యులు కంబాలపల్లి ఆనందు జిల్లా సహాయ కార్యదర్శి ఉడుకుండ్ల రాములు చింతపల్లి మండల కార్యదర్శి పోలే యాదయ్య నాయకులు కృష్ణయ్య జాజుల వెంకటమ్మ యాచారం యాదమ్మ కన్నాలపల్లి ముత్తమ్మ కానుగుల రాములు ఆరకంటి లాలయ్య ఏర్పుల మైదయ్య నిడుదొడ్డి చంద్రయ్య పాల్గొన్నారు.

పటేల్ గూడెం, శ్రీనివాసపురంలో తాగునీటి కటకట


నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం పటేల్‌గూడెం,శ్రీనివాసపురం గ్రామాలలో నెల రోజుల నుండి తాగునీటి కటకట మొదలైంది. మార్చి 15వ తేదీ దాటినాక సమస్య తీవ్రతరమైంది. జనవరి నెల మొదటి నుండి నీటి సమస్య ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.గ్రామాలకు ప్రత్యేకఅధికారులు ఉన్నప్పటికీ పెద్దగా ప్రజలను పట్టించుకోవడంలేదని చెబుతున్నారు. గృహ అవసరాలకు , కాలకృత్యాలకు, ఇతర వినియోగానికి ,దాదాపు ఒక వ్యక్తికి ఎంత పొదుపుగా నీటిని వాడిన 40, 50 లీటర్ల, 100 లీటర్ల లోపు వరకు వినియోగించాల్సి ఉంటుంది. తాగునీరు సరిపోకపోవడంతో గ్రామాలలో ప్రైవేట్ వ్యక్తుల పంపుసెట్ల వద్దనుండి ట్యాంకర్ల ద్వారా 2000 లీటర్ల నీటిని కొనుగోలు చేస్తే 1500 రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. పంచాయతీ సెక్రటరీ సెలవులో ఉండడంతో , ప్రత్య ప్రత్యేక అధికారి రోజు రాకపోవడంతో , ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని అర్థం కాని పరిస్థితి నెలకొంది.



పటేల్ గూడెం గ్రామంలో దాదాపు 1,000 నుండి 1200 మంది జనాభా కలిగి ఉంటారు. శ్రీనివాసపురంలో 700 నుండి 1000 మంది ఉంటారు. రెండు గ్రామాల ప్రజల పరిస్థితి రోజు ,రోజు ముందు నుయ్యి, వెనుక గొయ్యి ఇలా తయారయింది. మార్చి రెండో వారం నుండి ఎండల తీవ్రత మరింత పెరగడంతో ప్రజలకు మంచినీటి సమస్య మరింత జటిలమైంది. కొందరైతే 1500 రూపాయలు పెట్టి ట్యాంకర్ కొనుగోలు చేస్తున్నారు. మరి కొందరైతే కిలోమీటర్ల కొద్దీ వెళ్లి వ్యవసాయ బవుల వద్ద మంచినీరు తెచ్చుకున్న తెచ్చుకుంటున్న పరిస్థితి. కోలేని వారు బావుల వద్దకే వెళ్లి స్నానం చేస్తూ , బట్టలు పిండుకుంటున్న పరిస్థితి. ఓకే గ్రామాలలో భూగర్భ జలాల అడుగంటిపోయి బోరు బావులు ఎండిపోయాయి.కొన్ని బోర్లు నడుస్తున్న పరిస్థితి ఉండడంతో, మా బావల వద్దకు రావద్దు అనే పరిస్థితి ఉంది. స్నానాలు సైతం రోజు చేయకుండా వారంలో ఒకటి రెండు సార్లు మాత్రమే చేస్తున్న పరిస్థితి. గ్రామాలలో సర్పంచు వార్డ్ సభ్యులు కూడా పదవులలో లేకపోవడంతో జవాబుదారితనం లేకుండా పోయింది. ప్రజలు ఎవర్ని నిలదీయలేని విధంగా పరిస్థితి తయారైంది.కృష్ణ, మిషన్ భగీరథ మంచినీరు గ్రామాలలో కొన్ని కాలనీలలో పరిమితం కావడంతో జనవరి మార్చు 15 వరకు 85 రోజులలో రోజుల నుండి నీటి సరఫరా నిలిచిపోయింది. లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి మిషన్ భగీరథ కొరకు ట్యాంకులు కొత్త పైప్ లైన్లు వేసినప్పటికీ నిరుపయోగంగా మారిపోయిందని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.ఒక్కో ట్యాంకర్ నీటిని, ఒక నలుగురు కలిసి చేస్తే పొదుపుగా వాడుకున్నట్లయితే కేవలం నాలుగు రోజుల నుండి వారం రోజులు ఉపయోగించుకుంటున్నారు.సమస్య తీవ్రతరం గా ఉన్నప్పటికీ అధికారులు గానీ, గ్రామాలకు నియమించబడ్డ ప్రత్యేక అధికారులు గానీ, సమస్య పరిష్కరించేందుకు చొరవ చూపడం లేదని, గ్రామాలను పరిశీలించలేదని ప్రజలు మండిపడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇట్లాంటి కరువే వచ్చిందని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. వెంటనే మంచినీటి సమస్య తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మంచినీటిని వెంటనే సరఫరా చేయాలి
భీమగాని నరసయ్య- పటేల్‌గూడెం గ్రామం



గ్రామంలో రెండు మూడు నెలల నుండి నీటి సమస్య తీవ్రతరమైంది. గత జనవరి మాసం నుండి ట్యాంకర్ల ద్వారా మంచినీటిని కొనుగోలు చేయాల్సి వస్తుంది.ఒక్కో ట్యాంకర్ కు 2000, లీటర్ల నీటిని 1500 రూపాయలు వెచ్చించి కొంటున్నాం. ఇద్దరం, ముగ్గురం కలిసి ఒక ట్యాంకర్ ను కొనుగోలు చేస్తే వారం రోజులకు కూడా సరిపోవడం లేదు. ప్రజల చేత ఎన్నిక కాబడిన పాలకులు లేరు. మమ్మల్ని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. నీటీ సమస్య గురించి ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. కలెక్టర్ హనుమంతరావు కలగజేసుకుని వెంటనే పటేల్‌గూడెంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి.

నీటి సరఫరా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి
శ్రీనివాసపురం గ్రామస్తురాలు చౌడబోయిన భాగ్యలక్ష్మి



గ్రామంలో చేతిపంపులు అసలే లేవు. మంచినీరు అందించేందుకు బావులు లేవు.నీటీ సమస్య తీర్చేందుకు మరో రెండు, మూడు బోర్లు వేస్తే బాగుంటుంది.ప్రజల పక్షాన పని చేసే పార్టీలు కూడా కనుమరుగయ్యాయి. ఆర్ డబ్ల్యూఎస్ కార్యాలయం, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా చేపడతాం.

ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి



- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ హనుమంతరావు కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి స్వీకరించారు.దరఖాస్తులను సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.రెవెన్యూ శాఖ 34, జిల్లా పంచాయతీ శాఖ 11, మున్సిపాలిటీ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2, సివిల్ సప్లైస్ 2,దేవాదాయ శాఖ 2, జిల్లా కో ఆపరేట్ , ఆర్ అండ్ బి , జిల్లా సంక్షేమ , లేబర్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయని తెలిపారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు.వివిధశాఖలలో పెండింగ్ ఉన్న సంక్షేమ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ధరఖాస్తులు పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణి ధరఖాస్తులు సరైన రీతిలో అర్జీదారులకు సమధానమిస్తూ పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజలనుండి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. ప్రజలు 70-80 కిలోమీటర్ల నుండి వారి సమస్యలు చెప్పటానికి ప్రజావాణి కి వస్తున్నారు కాబట్టి ప్రతి అర్జిని పరిశీలించి ఖచ్చితమైన సమాధానం తెలుపుతూ వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి కి వచ్చేటపుడు అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న దరఖాస్తుల స్థితి ఎంతో తెలుపుతూ అబ్ స్ట్రాక్ట్ తీసుకొని రావాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి బాపూలే భవనం లో నిర్వహించే ప్రజావాణి ధరఖాస్తులు జిల్లాలో 36 ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని శాఖల వారీగా చదివి వినిపించారు. పెండింగ్ లో ఉన్న 36 రాష్ట్ర స్థాయి ప్రజావాణి ధరఖాస్తులు , అలాగే 630 జిల్లా స్థాయి ప్రజావాణి ధరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజా సమస్యలు తీర్చాలని సూచించారు.కలెక్టరేట్ సిబ్బంది అందరు పేస్ రికగ్నయిజేషన్(బయోమెట్రిక్) ద్వారా తప్పనిసరిగా ప్రతిరోజు ఉదయం 10:30 లోపు అలాగే సాయంత్రం 5:00 తర్వాత ప్రతిఒక్కరు హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు. నేడు నిర్వహించిన ప్రజావాణిలో రెవిన్యూ శాఖకి 34 ధరఖాస్తులు, డీఆర్డీఏకి 5 ధరఖాస్తులు, ఇరిగేషన్‌కి 5, వ్యవసాయ శాఖ 3, మున్సిపాల్టీ 3 ధరఖాస్తులు మొత్తం 62 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించాటానికి సంబంధిత అధికారులకి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ వివి అప్పారావు, డీఎంహెచ్ఓ కోటాచలం, డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదర్ రెడ్డి, డీటీడీఓ శంకర్, సీపీఓ కిషన్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలి

- జిల్లా ఎస్పీ కే నరసింహ

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలకు రావాలని జిల్లా ఎస్పీ కే నరసింహ సూచించారు. ఆత్మకూరు పోలీసుల అధ్వర్యంలో సోమవారం మండలం కేంద్రంలో గల ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌లో 10వతరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వసతి గృహం ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు పలు అంశాల మీద అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరుపులు, బెడ్ షీట్స్, బకెట్స్, పరీక్షా సామాగ్రి అందించారు. మంచి ఆలోచనలతో ఉత్తమ పౌరులుగా ఉంటాం అని విద్యార్థులతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించి జిల్లాలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు అందరికీ జిల్లా పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివి నేను ఈ స్థాయికి ఎదగడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు అందరూ సహాయసహకారాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ రవి, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై శ్రీకాంత్ గౌడ్, స్థానిక ఎమ్మార్వో హరి కిషోర్ వర్మ, హాస్టల్ వార్డెన్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీసు సిబ్బంది అన్నారు.

నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్



నవ తెలంగాణ -నకిరేకల్

పట్టణంలోని 9వ వార్డు మార్కెట్ రోడ్డులో ఇటీవల రూ. 60 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు, మురుగు కాలువ నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు.నాణ్యత లోపం లేకుండా నిర్మాణ పనులు చేయాలని సూచించారు.

రైతులను నట్టేటా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-బొమ్మలరామారం



కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలని నట్టేటా ముంచిందని, రైతులకు ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షులు మాలోతు వినోద్‌నాయక్ ఆరోపించారు.ఈ విషయమై సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ వినపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలని నట్టేట్ల ముంచిందనీ,కాంగ్రెస్ ప్రభుత్వము అధికరంలోకి రాకాముంధు డిక్లరేషన్ పేరు మిద,వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలైమందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికరంలోకి రాకముంధు లీటర్ పాలకు రూ.10 బోనస్ కల్పిస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు.పంటలకు బోనస్ క్వింటాకు రూ.500 ఇవ్వాలని కోరారు.రుణమాఫీ రూ.2లక్షలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు రవిశంకర్,గుండ్ల గోపాల్, ఏల్లాగౌడ్, గుర్రం ప్రవీణ్‌రెడ్డి,భాస్కర్,రవీందర్‌రెడ్డి, ధీరావత్ నర్సింహ, మోహన్,రాజు పాల్గొన్నారు.

19న డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా

నవ తెలంగాణ -క్లాక్ టవర్

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19న జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ మండలంలోని ముషంపల్లి, రసూల్ పుర,వెలుగుపల్లి, అన్నారం తదితర గ్రామాల పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బడ్జెట్ కేటాయించి పదివేల వేతనం అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల బిల్లులు, వేతనం వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఫాతిమా, బుచ్చమ్మ ఎల్లమ్మ ,అమీనా, గొర్రె సత్తెమ్మ, బరిగల అలివేలు, పోతేపాక లింగమ్మ, కె సైదమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలు ఉద్యోగులే చేయాలా సీఎం గారూ : టాప్రా

నవతెలంగాణ-మిర్యాలగూడటౌన్

త్యాగాలు ఉద్యోగులే చేయాలా సీఎం గారూ అని టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగులకు త్యాగాలు చేయడం కొత్తేమి కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాల అమలు చేయడం గానీ, వాటిని ప్రజలకు అందించడంలో ప్రధాన పాత్ర వహిస్తే వారి కష్ట ఫలితాన్ని ఇవ్వకుండా మభ్యపెట్టే మాటలు చెప్పడం సరికాదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులకు గత ప్రభుత్వం అన్ని విధాలుగా నష్టం చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్ర అప్పుల్లో ఉంది, జీతాలు ఇవ్వటమే కష్టంగా ఉంది, ఇక డీఏలు పీఆర్సీ లు అడిగితే ఎట్లా...? సంపద మీకే ఇస్తా మీరే పంచండి' అని అంటే ఎలా అని ప్రశ్నించారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

28న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

మహిళలకు రూ. 2500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ తో ఈనెల 28 న నల్గొండ జిల్లా కార్యాలయ ఎదుట జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. సోమవారం కనగల్ మండలం పర్వతగిరి, దర్వేషిపురం గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కు ప్రతినెలా రూ.2500 ఇస్తామన్న గ్యారంటీ ఏమైనదని ప్రశ్నించారు. ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. బస్సు, గ్యాస్, మినహా ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు నెలగొండరాశి లింగయ్య ,ఎండీ సుల్తానా, రాములు, లింగయ్య, వెంకటయ్య ,శ్రీరాములు, నర్సింహా, సైదులు, వెంకన్న ,పరమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న చందంపల్లి గ్రామానికి చేరుకోవాలంటే ఇబ్బందులు పడాల్సిందే. గ్రామానికి వెళ్లే రహదారి గుంతల మయంగా మారడంతో చీకటిలో ప్రయాణం నరకప్రాయమే. దీనికి తోడు ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎక్కిగ్రామానికి వెళ్లాలంటే ప్రమాదాలను ఆహ్వానించినట్లే. గ్రామానికి వెళ్లే రహదారి కి మరమ్మతులు చేపట్టి నకిరేకల్ పట్టణంలోని బైపాస్ సమీపం నుండి చందంపల్లి గ్రామానికి వెళ్లేందుకు సర్వీసు రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- గుంతల రోడ్డుతో ఇబ్బందులు
- సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయండి

చందంపల్లి రోడ్డు వెతలు తీరేదెన్నడో..?

నవతెలంగాణ నకిరేకల్

మండలంలోని చందంపల్లి గ్రామం నుండి నకిరేకల్ పట్టణానికి జీవనోపాధి కోసం వందల సంఖ్యలో కుటుంబాలు నిత్యం నకిరేకల్ కు వస్తుంటారు. చందంపల్లి పరిసర గ్రామాలైనా గొల్లగూడెం, అడవి బొల్లారం, మాణిక్యాల గూడెం నుండి కూడా నిత్యం పాల వ్యాపారస్తులు, భవన నిర్మాణ కార్మికులు తోపాటు నిమ్మకాయ ఆటోలు చందంపల్లి మీదుగా నకిరేకల్ కు వస్తుంటాయి. గ్రామం నుండి నకిరేకల్ పట్టణానికి వచ్చేందుకు ఉన్న రోడ్డు గుంతలతో ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు.చందంపల్లి స్టేజి సమీపంలో తానంచర్ల నుండి శిరోంచ వరకు వెళ్లే 365 వ జాతీయ రహదారి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించారు. నకిరేకల్ నుండి చందంపల్లి గ్రామానికి వెళ్లాలంటే హరికృష్ణ ఫార్ బాయిల్డ్ మోడ్రన్ రైస్ మిల్ సమీపము నుండి ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎక్కి సుమారు కిలోమీటర్ ప్రయాణం చేసిన తర్వాత సర్వీసు రోడ్డులోకి దిగాల్సి ఉంది. దీంతో రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయి.


గతంలో ప్రమాదాలు ఎన్నో...

65వ జాతీయ రహదారి విస్తరణ సమయంలో చందంపల్లి స్టేజి వద్ద గ్రామానికి వెళ్లేందుకు యూ టర్న్ ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాల వేగానికి గ్రామానికి వెళ్లే వాహనదారులకు కనిపించక ఎంతోమంది ఆ వాహనాలకు ఢీకొని మృత్యువాత పడ్డారు. వీటికి అడ్డుకట్ట వేసేందుకు ఆ దారిని సైతం మూసివేశారు. దారిని మూసివేసిన దగ్గర నుండి గ్రామానికి చేరుకోవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఆ తర్వాత 365 జాతీయ రహదారి నిర్మాణ సమయంలో స్టేజి సమీపము నుండి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయడంతో ఈ కష్టాలు మరింత ఎక్కువయ్యాయి. గ్రామానికి చేరుకోవాలంటే చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దీంతో ప్రయాణ దూరం పెరిగింది.

సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయండి


చందంపల్లి గ్రామానికి వెళ్లే వారికి అనుకూలంగా నకిరేకల్ దేవీ పెట్రోల్ బంక్ సమీపంలోని బైపాస్ వద్ద నుండి సర్వీసు రోడ్డును ఒక కిలోమీటర్ వరకు నిర్మించినట్లయితే ఎటువంటి ప్రమాదాల బారిన పడకుండా చందంపల్లి స్టేజి వరకు చేరుకోవచ్చు. ఇక అక్కడనుండి గ్రామానికి చేరుకోవాలంటే 1.5 కి. మీ. ప్రయాణించాల్సిందే. ఈ రోడ్డు కూడా గుంతల మయంగా ఉంది. ఈ రోడ్డుకు కొత్త బీటీ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామానికి చేరుకోవాలంటే ఇబ్బందులు పడాల్సిందే
పాలడుగు పరమేష్, చందంపల్లి



చందంపల్లి గ్రామానికి చేరుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నాం. గ్రామం నుండి నకిరేకల్ పట్టణానికి వెళ్లేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేవు. నకిరేకల్ నుండి గ్రామానికి వెళ్లాలంటే మాత్రం ఇబ్బందులు పడాల్సిందే. సర్వీస్ రోడ్డు లేక ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఎక్కి దిగాలంటే ప్రమాదాలతో కూడుకున్న పరిస్థితి. అధికారులు ఆలోచించి నకిరేకల్ బైపాస్ నుండి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి.

గుంతల రోడ్డును బీటీ రోడ్డుగా మార్చండి
శనిగారపు లింగయ్య, చందంపల్లి



చందంపల్లి స్టేజి నుండి గ్రామానికి వెళ్లే 1.5 కిలోమీటర్ దూరం రోడ్డు అసాంతం గుంతల మయంగా మారింది. వర్షాకాలంలో, రాత్రిపూట ఈ రోడ్డు వెంబడి ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించి గుంతల మయంగా ఉన్న రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి.

24 నుండి 26 వరకు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట దీక్షలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఈనెల 24,25,26 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల వద్ద రిలే దీక్షలు జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలునిచ్చారు. ఆ పార్టీ ప్రజా పోరు యాత్రలో భాగంగా నల్గొండ మండలం వెలుగుపల్లి, ముషంపల్లి గ్రామాలలో ప్రజలతో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రైతంగానికి సన్నాలకు బోనస్ ఇంతవరకు వేయలేదన్నారు. ఉపాధి హామీ ఆత్మీయ భరోసా అర్హులైన అందరికి అందించాలిని డిమాండ్ చేశారు. 20 రోజుల పని నిబంధన తొలగించి భూమిలేని పేదలకు తక్షణమే వర్తింపజేయాలన్నారు. వెలుగుపల్లి గ్రామం లో గుడిసెలో నివాసం ఉంటున్న కుటుంబాన్ని పరిశీలన చేశాము అర్హత వున్నా పేదలకు అందరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండా అనురాధ, నల్గొండ మండల కార్యదర్శి నలపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు జిల్లా అంజయ్య, కొండా వెంకన్న, పోలె సత్యనారాయణ,గ్రామ నాయకులు రైతులు, యారమాడ బాబూరెడ్డి, విజయ్ రెడ్డి వెంకన్న, ముత్తయ్య రామకృష్ణ, లింగయ్య, శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని అప్పుల కుప్పగా మార్చిన మోడీ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

దేశంలో పాలించిన ప్రధాన మంత్రుల కంటే ఈ పదేండ్లలో ప్రధానమంత్రి మోడీ రూ.130 లక్షల కోట్లతో అప్పుల కుప్పగా మార్చారని రాష్ట్ర ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య ఆరోపించారు. సోమవారం 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడారు. బీసీ అంశం మాట్లాడమంటే, కొందరు మోడీ అంశం గురించి మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. ఇంత అప్పు చేసి భారతదేశాన్ని ఎక్కడ తాకట్టు పెట్టాలని చూస్తున్నారని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా బీసీ కులగణన చేయాలనే సంకల్పాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నెరవేర్చారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రతి రాష్ట్రంలో కులగణన జరిగేదని ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన వల్ల ప్రతి కుటుంబం వివరాలు ఎక్స్‌రే లాగా సమాచారం ఉంటుందని వివరించారు. రేవంత్‌రెడ్డి బీసీల గురించి ఆలోచించి బీసీ బిల్లు ప్రవేశ పెడుతున్న సందర్భంలో బీసీల కోసం మాట్లాడకుండా బీజేపీ ఎమ్మెల్యేలు మోడీ గురించి ఎలా మాట్లాడుతారని దుయ్యబట్టారు. పదేండ్లలో బీసీలను అణగదొక్కారని, ఇప్పుడు బీసీ బిల్లుపై చర్చలో కూడా బీసీల కోసం మద్దతు ఇవ్వకపోవడం ఏంటన్నారు.రేవంత్ చేసిన బీసీ కులగణనకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెడుతున్న బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు.

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న కృషి అభినందనీయమని మండలపరిధిలోని పంతంగి గ్రామ మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమలో ప్రతిభా వంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్‌షిప్పును దివీస్‌జనరల్ మేనేజర్ జి.బాలకిశోర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలపరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మంది విద్యార్థులకు రూ.7,93,450 స్కాలర్‌షిప్ చెక్కులను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ముద్దం సుమిత్ర, మద్దెల సందీప్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, దివీస్ అధికారులు వీరయ్య, శివప్రసాద్, గోపి, సాయికృష్ణ, వంశీకృష్ణ పాల్గొన్నారు.

భయంతో కాదు.. భవిష్యత్తుకు బాసటగా నిలవాలి

నవతెలంగాణ-మునుగోడు



విద్యార్థులు పరీక్షలలో పాల్గొనేటప్పుడు భయంతో కాకుండా భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా లక్ష్యాన్ని పెట్టుకుని విజయాన్ని చేరుకోవాలని వెదిరె ఫౌండేషన్ సభ్యులు వెదిరె విజేందర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని కొంపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కావాల్సిన ఎగ్జామ్స్ మెటీరియల్ అందించి, విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ మొగుదాల శ్యామల, ప్రధానోపాధ్యాయులు వెంకట నారాయణ, వీరమల్ల సురేష్, డా.సంకు శంకర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి బి. రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలన్నారు. ఏఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఎరుకల అంజయ్య, శాఖ కార్యదర్శి గ్యార సైదులు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, ఎరకల రంగయ్య, వెంకటయ్య సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు అందుకున్న నరేష్

నవతెలంగాణ-హాలియా

మున్సిపాలిటీ చెందిన గొట్టి ముక్కల నరేష్ ఇంపాక్ట్ ఇంట ర్నేషనల్ క్లబ్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు అం దుకున్నారు. ఆదివారం నల్గొండ నీ లీఫ్ హెూటల్‌లో జరిగిన



ముగింపు శిక్షణా కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు ఆదేశాలతో ఈ అవార్డును ప్రముఖ రచయిత బెల్లి యాదయ్య, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్, రీజినల్ సెక్రటరీ కోట్ల సాయి కిరణ్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు. నెల రోజులు శిక్షణలో మోటివేషనల్ స్పీకర్‌గా ఎలా మాట్లాడాలి ఎలా ఉండాలి అనేటటువంటి మెలకువలు నైపుణ్యపు శిక్షణా తరగతులు నిర్వహించారు. అనంతరం . ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నేటి సమాజానికి తన వంతుగా ఏదైనా చేయాలన్న బాధ్యతతో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ లో బాధ్యతలు తీసుకొని సమాజానికి సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మెంటర్లు, స్పీకర్స్ ట్రైనర్స్ వీరెల్లి శ్రీలత,హర్షిత, అంజిరెడ్డి, పృధ్వీ, రవి, పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



- ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చండూరు

18ఏండ్లా నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన అఖిలపక్ష పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లునిండిన వెంటనే ఎప్పుడైన ఓటరుగా ఓటు నమోదు చేసుకోవచ్చాన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కోన్నారు. రాజకీయ పార్టీ నాయకులు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రశాంతంగా, సామరస్యంగా గొడవలకు తావులేకుండా జరిగేటట్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అజయ్, ఎలక్షన్ డ్యూటీ ఎండి ఇసాక్, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, టీడీపీ నాయకులు ఎండి షరీఫ్, బీజేపీ మండల అధ్యక్షులు ముదిగొండ అంజనేయులు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఆర్డీవో సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం

స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అఖిలపక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటేశ్వరు ఓటర్ నమోదుపై జరుగుతున్న సమావేశానికి వచ్చిన అఖిలపక్ష పార్టీల నేతలకు కనీసం తాగునీరు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ బాధ్యులు ఎవరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిలపక్ష పార్టీ నేతలు కూడా చూసి ఏమీ అనలేకపోయారు. మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

ఆత్మీయతకు క్రీడా సాంస్కృతిక పోటీలు దోహదం

విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి,
ఉపాధ్యక్షులు రావేళ్ళ సీతారామయ్య



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాహిత్య సంస్కృతిక పోటీలు ఆత్మీయతకు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం మైదానంలో రసవత్వంగా నడుస్తున్న క్రీడా సాంస్కృతిక పోటీలను వారు పర్యవేక్షించి మాట్లాడారు భారతదేశ చరిత్రలోనే కోదాడ లో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక సాహిత్య పోటీలు నిర్వహించడం చరిత్రలో మైలురాయిగా నిలుస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి ఆరుపదుల వయసు దాటిన యువకుల మాదిరిగా క్రీడల్లో పాల్గొనేందుకు భారీగా క్రీడాకారులు తరలివచ్చారన్నారు. క్రీడలు శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. కాగా మంగళవారం క్యారమ్స్ చెస్ టెన్నికాయిట్ షటిల్ నడక పోటీలు సెమీఫైనల్ దశకు చేరుకున్నాయి రేపు మధ్యాహ్నం వరకు ఫైనల్స్ ముగించుకొని బహుమతి ప్రధానోత్స కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతిభకు వయసు అడ్డం రాదని క్రీడల్లో విశ్రాంత ఉద్యోగులు ప్రతిభను కనిపరిస్తూ చూపరులను ఆకట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి బొల్లు రాంబాబు, యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు, విద్యాసాగర్ రావు, భ్రమరాంబ, రఘు, ఓరుగంటి రవి తదితరులున్నారు.

'మైహోమ్ సిమెంట్ ఉత్పత్తిని నిలుపుదల చేయాలి'

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి గ్రామపంచాయతీ పన్ను చెల్లించకుండా మేళ్లచెరువు మండల కేంద్రంలో నడుస్తున్న మైహెూమ్ సిమెంట్స్ పరిశ్రమ యూనిట్-4 ప్లాంట్ సిమెంటు ఉత్పత్తిని బేషరతుగా నిలువుదల చేయాలంటూ న్యాయవాది కమతం నాగార్జున జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుకు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1500 కోట్లు విలువైన ప్రాజెక్టు నుండి వెంటనే గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయాలని అన్నారు. గ్రామంలో సామాన్యుడు నుండి ముక్కు పిండి పంచాయతీ పన్ను వసూలు చేస్తున్న గ్రామపంచాయతీ అధికారులు మైహెూం సంస్థ నుండి పన్ను వసూలు చేయకపోవడం వెనుక కుట్ర దాగున్నదని పేర్కొన్నారు. యూనిట్-4 సిమెంట్ ప్లాంట్‌కు తేదీ 2-12-2023 అనుమతులు జారీ చేసిన గ్రామపంచాయతీ, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన రెండేళ్ల గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రూ.1500 కోట్ల విలువచేసే మైహెూమ్ సిమెంట్స్ యూనిట్-4 ప్లాంట్‌కు గ్రామపంచాయతీ పన్ను ద్వారా రూ. 5కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఒక్క రూపాయి కూడా పన్ను వసూలు చేయక పోవడంపై గ్రామపంచాయతీ అధికారుల తీరుపై అనుమానం ఉన్నదని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. మైహెూమ్ సిమెంట్స్ సంస్థ గ్రామ పంచాయతీ పన్ను చెల్లించకపోవడం వల్లనే మేళ్లచెరువు గ్రామ పంచాయతీ అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. నిబంధనల ప్రకారం మైహెూమ్ సిమెంట్స్ సంస్థ నుండి గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయాలని కోరారు. పన్ను చెల్లించేంతవరకు మైహెూమ్ సిమెంట్ పరిశ్రమ సిమెంట్ ఉత్పత్తిని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.


ఉద్యోగుల డీఏ చెల్లించాలి

నవతెలంగాణ-మద్దిరాల

పెరిగిన ఖర్చులతో ఉద్యోగులు అప్పుల్లో ఉన్నారని, వారికి రావలసిన 6 డీఏలను వెంటనే చెల్లించాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేపాక లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీటీఎఫ్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిండు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులను డీఏలను అడగవద్దు అనడం సరికాదన్నారు. ఉద్యోగులు పేద వారిలా సర్దుకుపోలేక, ధన వంతులతో పోటీ పడలేక విద్యకు, వైద్యానికి, కార్పొరేట్ ల ను ఆశ్రయించి, వారి కబంద హస్తాలనుండి బయట పడలేక గత్యంతరం లేని పరిస్థితులలో అప్పుల ఊబిలో చిక్కుకున్నారని అన్నారు. పిల్లల పెళ్లిళ్ల కొరకు తాము దాచుకున్న జీపీఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ డబ్బులు కూడా ప్రభుత్వం సకాలంలో చెల్లించక మరింత అప్పుల భారంతో ఉద్యోగులు సతమతం అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. రాములు, బి వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ కొరివి మధు, సభ్యులుఎం. డి. అలీమోద్దీన్, ఎస్.నగేష్,టి.శ్రీనివాస్ రెడ్డి, పి.వెంకట రాం రెడ్డి, ఎం. రోచిష్ట కుమార్, ఏ.విజయ్, జి.శివకుమార్, పి.సురేష్, బి.శిల్ప తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లలో తనిఖీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపాలిటీలోని 1, 6 వార్డులలో బహదూర్ పేట్ అంగన్వాడీ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సందర్శించి, బాలామృతం -సరఫరా అంగన్వాడీ కేంద్రాల ద్వారా సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సమీక్షలో ఫుడ్ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్, ప్రీ స్కూల్ పిల్లల రిజిస్టర్ అంగన్వాడీ సెంటర్ నుండి అందుతున్న సేవల లబ్ధిదారుల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏ ఎజాస్, కుళ్ల నర్సింహులు, కుక్కడపు, బాబా, ఖమ్మంపల్లి శ్రీరాములు,ఐసీడీఎస్ పీడీ, ఆర్డీవో, సీడీపీఓ సూపర్వైజర్, ఆలేరు ప్రాజెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



నవతెలంగాణ-మోత్కూర్

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో పాఠశాల పూర్వ విద్యార్థులు దాతల రూపంలో సహకారం అందించడం అభినందనీయమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి సుంకరనేని సురేష్‌బాబు అమ్మా నాన్నల జ్ఞాపకార్థం ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన భోజనశాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులే జీవితంలో విజయాలు సాధించి ఉన్నతస్థాయిలో ఉన్నారని తెలిపారు. సురేష్ బాబును ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సంస్కారవంతమైన పౌరుడిగా చదువు చెప్పిన పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దాత సుంకరనేని సురేష్ బాబును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ,అన్ని తరగతుల విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ దబ్బటి శైలజ, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య వివిధ పార్టీల నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, కొణతం నాగార్జున్‌రెడ్డి, అన్నెపు వెంకట్,డి. సత్యనారాయణాచారి, మెతుకు అంజయ్య పాఠశాల పూర్వ విద్యార్థులు గుజ్జ సోమనరసయ్య, మొగుళ్లపల్లి సోమయ్య, బయ్యని రాజు, ఉపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు, ఇ.రాంప్రసాద్, టి అంజయ్య, డి. వెంకటయ్య, కె.శ్రీనివాస్, సుధీర్‌కుమార్, లలితకుమారి, మంజుల, రామకృష్ణ ,రవీందర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, అక్కినేపల్లి వెంకటాచారి ,స్వప్న, రవికుమార్, ఆర్. వెంకటాచారి, లింగయ్య, ఉప్పలయ్య, జయశ్రీ, విమలమ్మ, వెంకటరమణ, శశికుమార్, వెంకటేశ్వర్లు, శంకర్, అశోక్ పాల్గొన్నారు.

రోడ్డు లేదు.. ఆర్టీసీ బస్సూ రాదు

- గిరిజన తండావాసులకు అందని ఫ్రీ బస్సు



నవతెలంగాణ-బొమ్మలరామారం

గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని పదే పదే ప్రజాప్రతినిధులు చెబుతున్న గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారుతున్నా తండాల అభివృద్ధి చెందడం లేదన్ని మండలంలో మొత్తం 36 గ్రామ పంచాయతీలు ఉండగా వీటిలో సగానికి వరకు గిరిజన తండాలేనన్నారు. వీటిలో పూర్తిస్థాయి మౌలిక వసతులు, రవాణా సదుపాయం లేక తండావాసులు ప్రతినిత్యం ఇబ్బందులు ఎదుర్కొక తప్పడం లేదన్నారు. మండలంలోని మర్యాల మీదుగా చౌదర్‌పల్లి కాల్వకుంట్లతండా, గోవిందతండా గ్రామాల మీదుగా చీకటిమామిడి గ్రామం వరకు రోడ్డు మరి అధ్వానంగా ఉందిని,ఈ రోడ్డు వెంట సుమారు 10కి పైగా గిరిజనతండాలు ఉన్నాయి. సరైన రోడ్డు లేక ఈ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక నిత్యం ఈ గిరిజన తండావాసులు, మండ లకేంద్రానికి గానీ, జిల్లా కేంద్రానికి గానీ పనుల నిమిత్తం వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలు,బస్సులేక విద్యార్థులకు నిత్యం అవస్థలు పడుతున్నారన్నారు.ఆటోలు లేదా కాలినడకన ప్రయాణిస్తుంటారన్నారు. ఇక్కడి పరిసర ప్రాంతంలో సుమారు. 200పై చిలుకు విద్యార్థులు ఉండగా, వీరందరూ ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకోవాలంటే చీకటి మామిడి, మర్యాల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు, ఆపై చదువుల కోసం మండలకేంద్రం వరకు నెలనెలా అద్దె ఆటోల్లో వెళ్లగా, భువనగిరి. హైదరాబాద్ వెళ్లేవారు చీకటిమామిడి అటు మర్యాల వరకు సొంత వాహనాలపై వచ్చి అక్కడ నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, దేవేందర్, సత్యనా రాయణ, కొమురయ్య, పాల్గొన్నారు.


రాష్ట్ర ఆర్థిక స్థితి యువత భుజస్కందాలపైనే ఉంది

- ప్రొఫెసర్ పురుషోత్తం



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంగా ఆర్థికంగా ముందడుగు వేయాలంటే యువత తమ బాధ్యతను గుర్తెరిగి నడుచుకోవాలని, రాష్ట్ర ఆర్థిక భవిష్యత్ నిర్దేతలు వారేనని ప్రొఫెసర్ పురుషోత్తం అన్నారు. సోమవారం స్థానిక కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్.ఉపేందర్ అధ్యక్షతన ఐసీఎస్ఎస్ఆర్ అధ్వర్యంలో అర్థశాస్త్ర విభాగంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న 'గ్రోత్ పొటెన్షియాలిటీస్ ఇన్ తెలంగాణ స్టేట్- ప్రాస్పెక్ట్స్ అండ్ ఛాలెంజ్' అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా మొదటి రోజు సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఎకనమిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ముత్యంరెడ్డి ఆర్థిక విధానాలలో సోషలిజం, మార్కెట్ ఎకానమీ మధ్య వ్యత్యాసం, వాటి ప్రయోజనాలు, ప్రభావాలు, సామాజిక సమానత్వ అభివృద్ధి గురించి వివరించారు. నాగార్జున విశ్వవిద్యాలయానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ధనిక రాష్ట్రమే కాని, ప్రజలు పేదలుగా మారడానికి కారణాలను విశ్లేషించారు. ప్రొఫెసర్ పురుషోత్తం ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఇంద్రకాంత్, ఎస్.రాములు, డాక్టర్ పరేష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షునిగా చాంద్‌పాషా

నవతెలంగాణ-తుర్కపల్లి



ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా చాంద్‌పాషాను మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కోశాధికారి ఉపేందర్ సమక్షంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు.మండల అధ్యక్షుడిగా చాంద్ పాషా, ఉపాధ్యక్షుడిగా మహేష్,ప్రధాన కార్యదర్శిగా ఇంద్రయ్య,కోశాధికారిగా మాధవి,సహాయ కార్యదర్శులుగా కల్యాణి,స్వాతిలనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్,పెంటయ్య, కర్ణాకర్,ఉపేందర్, కవిత,జయలక్ష్మి, లలిత,భవాని,రవిలు పాల్గొన్నారు.

నేడు అవగాహనా సమావేశం

నవతెలంగాణ-మోటకొండూరు

18 ఏండ్లు నిండిన కొత్త ఓటరు నమోదు, పేరు, ఇంటిపేరు,మరణించిన వారు, నివాసం లేని వారు, వివాహమైన వారిని తొలగించడం వంటి విషయాలపై మంగళవారం ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ఉన్నదని తహసీల్దార్ నాగదివ్య సోమవారం పేర్కొన్నారు.సలహాలు, సూచనలు చేయాలన్నారు.

నర్సమ్మ కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బొల్లారం నర్సమ్మ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయినందుకు ప్రభుత్వం వెంటనే రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటిపౌల్, జిల్లా కమిటీ సభ్యులు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కటికల రామచంద్రం డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం రాజపేట మండల కమిటీ ఆధ్వర్యంలో వడదెబ్బతో చనిపోయిన నరసమ్మ కుటుంబాన్ని పరామర్శించి, ఉపాధిహామీ పని ప్రదేశాన్ని కూడా సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెక్కాడితే డొక్కనిండని అనేకమంది నిరుపేదలు ఎండనక వాననక ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు.కానీ పని ప్రదేశంలో కూలీలకు నిలువ నీడ లేక, సరైన మౌలిక వసతులు లేక అనేక ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చా. ప్రభుత్వం రోజు కూలి 300 రూపాయలు నిర్ణయించినప్పటికీ కొలతల కారణంగా కూలీలు ప్రస్తుత ఎండాకాలంలో ఎంత పని చేసిన 150 రూపాయలు దాట్టడంలేదన్నారు.పనిప్రదేశంలో వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరూప, బాలమ్మ, సత్యలక్ష్మి, మమత, మల్లేష్, ఉప్పలయ్య, బాల్ రెడ్డి, శ్రీను సత్తయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



రాజపేటను కరువు మండలంగా ప్రకటించాలి

నవతెలంగాణ-రాజపేట

రాజపేటను కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సింగారం గ్రామంలో ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలించారు. ఎండిపోయిన వరి పంట వివరాలు వెంటనే సేకరించి రైతులకు ఎకరాకు రూ.25000 నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

యాదయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన మేడి యాదయ్య ఆదివారం మృతి చెందడంతో కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్‌గౌడ్ సోమవారం యాదయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. యాదయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కూనూరు గోపాల్, జివిస్ యాదవ్, భోగసహదేవ్, అంతటి మల్లేష్, కునూర్‌రాజు, బీఎస్.యాదవ్, బద్దుల మహేష్, జెల్ల శీను, రత్నం నరసింహ, మేడి సాయిబాబా, మేడి శంకరయ్య మేడి కృష్ణ, రాంబాబు మేడి నరసింహ, మేడిరమేష్, మేడి హరి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



జెడ్పీహెచ్‌ఎస్‌లో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సోమవారం రో మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య మాట్లాడుతూ విద్యార్థులు . అందరూ కష్టపడి చదివి వందశాతం ఉత్తీర్ణులై పాఠశాలకు, తల్లిదండ్రులకు, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. 10జీపీఏ వచ్చిన విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ తరపున రూ.10వేల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు,పెన్సిళ్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బినార్కట్ పల్లి మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ ,బి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులు

- డీఎస్పీ రాజశేఖర్‌రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులు అని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ పాఠశాల వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధీరావత్ ధర్మా నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించినారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు, మండల విద్యాధికారి బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి పాఠశాల ఏఐపిసి చైర్మన్ భవాని హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వకారణమన్నారు. పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల జాగ్రత్తగా చదివి ఉన్నత శిఖరాను అధిరోహించాలని అన్నారు. మండల విద్యాధికారి బాలునాయక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ పాసై ఉత్తీర్ణులై ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కష్టపడాలని అన్నారు . ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్ ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్, తావుర్యా,సంతోష్, అనిత జ్యోతి,ధనలక్ష్మి, అశ్విని, స్పందన, వెంకటరమణారెడ్డి, బెబిరాణి, వినోద, కాంతయ్య, పద్మావతి, కరుణాకర్,జానయ్య, జంగయ్య, లక్ష్మయ్య,స్వామి, మీనా,భవాని, సీమా,నస్రీన్, రేణుక,పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని సోలిపేట గ్రామంలో మొలుగు బాలామణి నరసయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై శ్రీశైలం యాదవ్ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్ యాదవ్, పోచం రెడ్డి, కిష్టయ్య రాజు యాదవ్, నాగేందర్ రెడ్డి, మొలుగు బాబు,శ్రీనివాస్‌రెడ్డి, మహేష్‌యాదవ్, అనిల్‌యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాను అరికట్టాలి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రేణిగుంట, బేగంపేట, చల్లూరు గ్రామాల వాగు నుండి ఇసుక అక్రమ తరలింపుపై చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ నాయకుల హస్తం ఉన్నదని ప్రచారం చేయడం సబబు కాదని కాంగ్రెస్ అధ్యక్షులు బొద్దులనగేష్ అన్నారు. రాజాపేట మండలం రేణికుంట గ్రామ పంచాయతీ వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేణికుంట, బేగంపేట, చల్లూరు గుండా ప్రవహిస్తున్న గంధమల్ల వాగుపై కొన్నేండ్లుగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇసుక మాఫియాలో ఉన్న కొందరు రాజకీయ నాయకులు గత పదవులను అడ్డుపెట్టుకొని యథేచ్ఛగా ఇసుక ఆక్రమణ చేస్తున్నారన్నారు. కొందరు గ్రామస్తులు అడ్డుకున్నప్పటికీ రాజకీయ పలుకుబడి తో బెదిరింపులకు పాల్పడు తున్నారని, బరితెగించి వాగులో ఇసుకను జల్లెడ వేసి సన్న ఇసుకను విక్రయిస్తున్నారని వివరించారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం సోమవారం నిర్వహించారు.సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్‌రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం సబ్జెక్టు ఉపాధ్యాయులు వారి వారి విషయాల గురించి పరీక్షల్లో ప్రశ్నలకు ఎలా జవాబులు రాయాలి అనే విషయాలను వివరించారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, ఎం.శ్రీనివాసరెడ్డి, ఆర్.రాధారాణి, మహిపాల్ రెడ్డి,ఆర్. మధుసూదన్, ఎస్.వీరస్వామి, పి.సరోజ పాల్గొన్నారు.

ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో...

నవతెలంగాణ-పెద్దవూర

ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో వీడలేమంటూ వీడిపోమంటూ స్టూడెంట్ నంబర్ వన్ సినిమాలో తలపించేలా మండలం లోని పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం,పాఠశాల వార్షికోత్సవ వేడుకలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ తరిరాము ఆధ్వర్యంలో మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పది ఫలితాల్లో ప్రతి ఒక్కరూ 10 జీపీఏ సాధించి పాఠశాలలను ఆదర్శంగా నిలుపాలని సూచించారు. ప్రతి సంవత్సరం చాలా మంది విద్యార్థులు ఈ స్కూల్ నుంచి వెళ్తూ ఉంటారని ఎంతోమంది ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులతో మంచి ర్యాంకులు తీసుకొచ్చే విధంగా కృషిచేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులపై ఎంతో కాలం నడిచిన ఈ అనుబంధాన్ని మరవలేక పోతున్నామని ఎంత స్థాయికి వెళ్లిన తమ గురువుల్ని గుర్తుపెట్టుకుని విద్యార్థులు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు మంచి పునాది ఇవ్వడంలో100 శాతం కృషి చేశామన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు ఘనసన్మానం చేశారు..ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పబ్బు యాదగిరి,పీఆర్టీయూ మండల అధ్యక్షులు దండ వీరారెడ్డి, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గోలి కృష్ణ,కస్తూరీభాగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోస్న,ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

నాగర్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని అభిరామేశ్వరరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి పరీక్షలు రాసి ఉన్నతమైన మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు సాంబశివరావు ,రాములు, పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థుల కు పెన్నులు , పరీక్ష ప్యాడ్లు అందజేశారు. హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో కూడా పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా హెచ్ఎం సిస్టర్ లలిత మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో 10వ తరగతి విద్య ఎంతో కీలకమైందని విద్యార్థికి అభివృద్ధి వైపు బాటలు వేసే దానిలో ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి పరీక్షలు మంచిగా రాసి ఉన్నతమైన మార్కులు సాధించి ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ జిల్లా,గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు పెద్దగోని యాదయ్య ఇటీవల తాటి చెట్టు పైనుండి పడి గాయపడ్డారు.కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు, వేంటనే వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయాన్ని ఆర్థిక సహాయాన్ని ఆ ట్రస్టు స్థానిక ప్రతినిధి నాతి గణేష్ , శ్రీసాయి రక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ ప్రభాకర్ గౌడ్ కొండా వెంకన్న చేతులమీదుగా బాధితుడు పెద్దగోని యాదయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధితుని సతీమణి పెద్దగోని భాగ్యమ్మ, కుమారుడు హరికృష్ణ, ఇతరులు వెంకటేష్,కుంభం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అనారోగ్యం కారణంగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని బెండల్ పహాడ్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగాల సైదులును సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మాజీ ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, బెండల్ పహాడ్ మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, నాయకులు వంగాల రామదాసు, జలెందర్,సురేందర్ పాల్గొన్నారు.

ఓయూ జేఏసీ నేతపై అరెస్ట్, రిమాండ్‌కు నిరాకరణ

నవతెలంగాణ-కోదాడటౌన్

సీఎం రేవంత్ రెడ్డిపై వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసి, ప్రదర్శన నిర్వహించిన నేపథ్యంలో కందుల మధును ఓయూ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం, నాంపల్లి కోర్టు ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ గన్నమనేని వాదిస్తూ పోలీసులు సుప్రీం కోర్టు ఆదేశాలను పాటించకుండా తప్పుడు ఆరోపణలతో కందుల మధును అరెస్టు చేశారని న్యాయస్థానానికి వివరించారు. కోర్టు కిరణ్‌కుమార్ గన్నమనేని వాదనలు పరిగణనలోకి తీసుకుని, కందుల మధుకు రిమాండ్ నిరాకరించిందని అడ్వకేట్ తెలిపారు.

గణిత శాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ యూనివర్శిటీ, సైన్స్ కళాశాల లోని గణిత విభాగం ఎం టి టి ఎస్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమానికి నేషనల్ బోర్డ్ ఫర్ హయ్యర్ మ్యాథమెటిక్స్ ఆర్థిక సహకారం అందిస్తుంది. అన్ని రాష్ట్రాల నుండి డిగ్రీ సెకండ్ ఇయర్ చదివే విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి వడపోత చేయగా 51 విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కాజా అల్తాఫ్ హుస్సేన్‌హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువత ఎప్పుడైతే క్రమశిక్షణ, జ్ఞానం పొందడం, ఇతరులకు సహాయం చేయడం ఇవన్నీ మన వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడటంలో స్పష్టత ఉండాలని సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమ నిర్వహణకు తోడ్పడిన రిజిస్ట్రార్ అల్వాల రవి , హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ దోమల రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగ అధిపతి డాక్టర్ మద్దిలేటి పసుపుల , సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రేమ్ సాగర్ ,గణిత శాఖ బిఓఎస్ డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి డాక్టర్ సముద్రాల ఉపేందర్ ,స్థానిక కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారు. ఈఈ కార్యక్రమంలో గణిత విభాగ అధ్యాపకులు డాక్టర్. డి. ఐమావతి, డాక్టర్. ఎ. శ్రీనివాస్, డాక్టర్.ఎస్. కిరణ్ కుమార్ డాక్టర్. రామచంద్రు వివిధ రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు హైదరాబాద్ లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగాయి. ఈ పోటీలలో గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు పందిరి సహస్ర లక్ష్మి, మహమ్మద్ ముబాసిర్ అలీ స్టాండ్ బై విభాగంలో పోకల ప్రీతిజెస్సీ ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30 న ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు .విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పోల గోవర్ధన్ , వ్యాయామ ఉపాధ్యాయుడు గంగపురం రాము ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని కొట్టాల గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఉబ్బు నరసింహ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండల మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య ద్వారా 20000 రూపాయలు,అదేవిధంగా కొట్టాల సిపిఐ గ్రామ శాఖ ద్వారా 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు బుర్ర శేఖర్,గ్రామ శాఖ కల్లెట్ల లింగయ్య,బుర్ర నరసింహ,గంట రాజు,రాము,కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని మేటి చందాపురం గ్రామ పంచాయతీ చెందిన గిరి మారయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లపంగి భిక్షం,దొడ్డి శ్రీను,గిరి యాదయ్య,గుయ్యని కృష్ణ,గుయ్యని లింగయ్యగిల్లి వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు.

రికార్డ్స్ సమర్పించాలి :ఎంఈఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని ప్రైవేటు పాఠశాలలు గత 15 ఏండ్ల నుండి 2024-25 వరకు మూతబడినట్లయితే వాటి యొక్క రికార్డ్స్ మొత్తము ఈ నెల 20 తేదీ లోపు ఎంఇఓ కార్యాలయంలో సబ్మిట్ చేయాలని ఎంఈఓ బాలు నాయక్ తెలిపారు. అదేవిధంగా గుర్తింపు లేకుండా పాఠశాల నిర్వహణ చేయరాదని, చేస్తే వారిపై శాఖ పరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అమరుల ఆశయ సాధనకు ముందుకు సాగుదాం

నవతెలంగాణ-నకిరేకల్

గాయని పల్లు నిర్మల తండ్రి, రైతు కూలీ సంఘం సీనియర్ నాయకులు చీటూరి సోమయ్య దశదినకర్మ సందర్భంగా నకిరేకల్ లో జనశక్తి నేత అమర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చెవ్వుగోని రజిత శ్రీనివాస్ ,కౌన్సిలర్ గాజుల సుకన్య నాయకులు వసంత, సునీత, జానకిరామ్ రెడ్డి, పర్వతాలు, కొమురయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఎండిన వరి చేలకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ - నాంపల్లి

ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం ఎకరానికి 30 వేలు రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం పల్లేటి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం నాంపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోన్నారు. అధ్యక్షునిగా అందుగుల రాములు, కార్యదర్శిగా పల్లేటి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా దండిగ శంకరయ్య, సహాయ కార్యదర్శిగా వాసిపాక ముత్యయ్య, మరో ఆరుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య, సైదులు ఎల్లయ్య ఉన్నారు.

ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



ట్రిబుల్ ఆర్ భూనిర్వాసిత రైతులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల నార్త్ సైడ్ ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ముట్టడి ప్రోగ్రాం ట్రిబుల్ ఆర్ బాధిత రైతులు చేస్తున్నారన్న అపోహతో పోలీసుల సోమవారం ఉదయం 4 గంటల నుంచి సంగారెడ్డి,గజ్వేల్ భూనిర్వాసిత రైతుల ఇండ్ల మీదికి వచ్చి ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌర్జన్యంగా భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఇప్పటికే తమ భూములు ట్రిబుల్‌ఆర్‌లో పోతున్నాయన్న భయంతో 10 మంది రైతులు మృతి చెందారన్నారు. ట్రిబుల్ ఆర్ బాధిత రైతులకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అక్రమ అరెస్టులు చేయించడం వలన రైతులు భయాందోళనకు చెంది మృతి చెందే అవకాశం ఉందన్నారు. రైతులు అధైర్యపడొద్దన్నారు.ఐక్యవేదిక తరపున ఐకమత్యంతో పోరాడుదామన్నారు.అరెస్టులను ఆపకపోతే ఉద్యమ తీవ్రతను పెంచుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసిత రైతులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, జాల వెంకటేష్ యాదవ్,డబ్బేటి రాములు గౌడ్, బోరం ప్రకాశ్‌రెడ్డి, సందగల మల్లేష్‌గౌడ్, మరుపాక లింగంగౌడ్,సంగారెడ్డి రైతులు పట్లోళ్ల రమేష్, పట్లోళ్ల ప్రతాప్ సింగ్,సేతు తలారిలు, గజ్వేల్ రైతులు జోసెఫ్, శ్రీనివాస్, బాల మల్లయ్య,మల్లేష్, భువనగిరి రైతులు ఔశెట్టి పాండు యాదవ్, అనిల్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుడు నరసింహ కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని కొట్టాల గ్రామంలో సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఉబ్బు నరసింహ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉబ్బు నరసింహ మృతదేహానికి పూలమాలవేసి, జోహార్లు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జిపి కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం కారణంగా చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించలేక మనస్థాపంతో జిపి కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా సదుపాయం,అతని భార్యకు ఉద్యోగం, పిల్లల చదువుల ఖర్చులను ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కార్మికులను చిన్నచూపు చూస్తుందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నక్క నరసింహ,మండల కమిటీ సభ్యులు ఊరు పక్క లింగయ్య, ఊరి పక్క నరసింహ,బిక్షమయ్య,ఊరు పక్క వెంకటయ్య, కందికంటి స్వామి,గుండె పూరి నరసింహ, జంగిలి వెంకటేష్, రామలింగా చారి పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

శాలిగౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాలిగౌరారం ఎస్సై సైదులు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమమైనవని నిరూపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ మండల కన్వీనర్ బట్ట సైదులు, నాయకులు చలకాని కుమార్, చలకాని మల్లయ్య, బట్ట అనిల్, అన్నేబోయిన అనిల్, మాది వెంకటేష్, అంకిరెడ్డి రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరి పాలన దినోత్సవం

నవతెలంగాణ-దామరచర్ల

మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రిన్సిపాల్ లిమా మేరీ ఆకాంక్షించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ లిమా మేరీ ,ఉపాధ్యాయులు సత్యనారాయణ, హనుమాన్ ,భీష్మా రెడ్డి , శ్రీను ,కిషన్ ,శేఖర్ , జాన్ పీటర్, సునీత, సులోచన , కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి దాతల విరాళం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీత రామాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం అభివృద్ధి పనులకు.నాంపల్లి మండలం తిరుమలగిరి గ్రామ వాస్తవ్యుడు మహమ్మద్ రావుఫ్ (చోటే) నిర్మాణ సహాయార్థం 60 వేల రూపాయలు విరాళం అందజేశారు. అదేవిధంగా నాంపల్లి నాంపల్లి మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు గుర్రం చంద్రమౌళి -యాదమ్మల కుమారుడు గుర్రం శ్రీను రూ. 51234 లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కోట రఘునందన్, వ్యాపారవేత్త అలంపల్లి ఆనంద్, గుర్రం భరతయ్య, సంఘం గణేష్, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

తెలంగాణ అసెంబ్లీలో దళిత స్పీకర్‌పై ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏపూర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు లింగయ్య, చంద్రమోహన్, వెంకటములు, వీరయ్య, రమేష్, బాబు, లాలు, ఉపేందర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

సావిత్రమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు కౌన్సిల్ దర్శకుర్తి సైదులు మాత్రం మూర్తి దర్శకొట్టి సావిత్రమ్మ దశదినకర్మ సోమవారం స్థానిక పద్మశాలి భవనంలో జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు చౌగోని రాములమ్మ-సైదులు, యాసారపు లక్ష్మి-వెంకన్న, పన్నాల పావని-శ్రీనివాస్, గడ్డం లక్ష్మీ నరసింహ స్వామి, వంటెపాక శ్రీకాంత్, మట్టిపల్లి కవిత-వీరేందర్, చౌగోని అఖిల-లక్ష్మణ్, బానోతు వెంకన్న, కొండ శ్రీను, నాయకులు వంటెపాక శ్రీకాంత్, శిగ శ్రీను, సమ్మెటి అఖిల్ ఉన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాన-చిట్యాల

విద్యార్థులు ఏకాగ్రతతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆసరా సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటరెడ్డితో కలిసి పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి.స్వామి, ఎ.నాగయ్య, లతీఫ్, యస్.సైదులు పి.కృష్ణమూర్తి శివసాయి పాల్గొన్నారు.

మండల వ్యవసాయ శాఖ అధికారిగా సాహస్

నవతెలంగాణ-మర్రిగూడ

మండల నూతన వ్యవసాయ శాఖ అధికారిగా ఎం.సాహస్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు.గతంలో సూర్యాపేట జిల్లాలో ఏఈఓ గా పని చేసిన ఈయన టీజీపీఎస్సీ ద్వారా నిర్వహించిన పరీక్ష ఫలితాలలో అగ్రికల్చర్ ఆఫీసర్ గా ఎన్నికై పోస్టింగ్ పై ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ పనిచేసిన ఏవో హేమలత బదిలీపై దేవరకొండకు వెళ్లారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపలి

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని యాదవుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన గంగా భవాని, లింగమంతుల స్వామి జాతర సందర్భంగా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించు కోవాలన్నారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్గూరి వల్లపు రెడ్డి,అర్వపల్లి నర్సింహ,మధా సుధాకర్‌గౌడ్, మహేందర్, వంగాల కృష్ణారెడ్డి, శ్రీను, యాదగిరి, రమావత్ దామోదర్,గౌర్ల శ్రీను,బొడ్డుపల్లి కృష్ణ, బొల్లిగొర్ల కొండల్,బోగది కృష్ణ రెడ్డి,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

కవితకు రాష్ట్రస్థాయి ర్యాంకు

నవతెలంగాణ-మిర్యాలగూడ



టీజీపీఎస్సీ సోమవారం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ వన్,టూ ఫలితాల్లో మిర్యాలగూడ మేరెడ్డి రాంచంద్ర రెడ్డి స్మారక గ్రంథాలయంలో చదివిన మేఘావత్ కవిత రాష్ట్ర స్థాయిలో 329వ ర్యాంక్ సాధించి ఉద్యోగానికి ఎంపిక అయింది. త్రిపురారం మండలం వస్రాంతండా పరిధిలోని నడిమి తండాకు చెందిన కవిత గత కొంత కాలంగా ఎటువంటి కోచింగ్ లేకుండా స్వతహాగా ప్రిపేర్ అయి ఉద్యోగం సాధించారు.కవిత ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు గిరిజన గురుకుల పాఠశాల ఇబ్రహీంపట్నం,ఇంటర్ అరవింద కళాశాల, డిగ్రీ సమత కళాశాల,పీజీ శాంతినికేతన్ కళాశాల మిర్యాలగూడలో పూర్తి చేశారు.కవిత రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.